# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 16 | శుక్రవారం 17 -01-2025 | పేజీలు : 12 | వెల-6




## ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్...

### 11 మంది నక్సల్స్ మృతి

**మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ**

**బీజాపూర్ జిల్లాలో కాల్పుల మోత**

**నేటి ఉదయం 9 గంటల నుంచి ఎదురుకాల్పులు**





ఇటీవల కాలంలో ఛత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లతో నక్సల్స్ కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల ఘటనలో 11 మంది మావోయిస్టులు మ ృతి చెందారు. ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దు అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది.

బీజాపూర్ జిల్లా బారేడుబాక అటవీ ప్రాంతం వద్ద భద్రతా దళాలకు, నక్సల్స్ కు మధ్య కాల్పులు జరిగాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సంయుక్త భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ ఉదయం 9 గంటల నుంచి కాల్పులు జరుగుతున్నాయి. ఘటన స్థలం నుంచి పోలీసులు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.



## 2047 నాటికి రూ.347 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం




**తలసరి ఆదాయం రూ.58.14 లక్షలకు పెంచడమే లక్ష్యం**

**వైసీపీ హయాంలో రాజధాని అమరావతిని 'భ్రష్టు' పట్టించారు**

**పోలవరాన్ని గోదాట్లో కలిపేశారు**

**పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు: సీఎం**

**వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకు**

2లో

రాష్ట్ర వ ృద్ధిరేటు రెండింతలు పెరిగితే సంపద నాలుగున్నర రెట్లు పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం 15శాతం వ ృద్ధిరేటు సాధించే దిశగా పనిచేస్తున్నట్టు తెలిపారు. 2047 నాటికి రాష్ట్ర జీఎస్డీపీ రూ.347 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.58, 14,916 కు పెంచడమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర వ ృద్ధిరేటుపై సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో అమరావతిని భ్రష్టు' పట్టించారని, గత ఐదేళ్లలో ఎవరికీ స్వేఛ్ఛ లేకుండా చేయడంతో పాటు పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా ప్రవర్తించారని మండిపడ్డారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపారని ఆరోపించారు. 'మేం సంపద స ృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివ ృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. అప్పుడు పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. స్వరా?ంధ్రప్రదేశ్, విజన్-2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రతి ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్వే ద్వారా ఎన్పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించడంలో తలెత్తే ఇబ్బందులను వీటితో అధిగమించవచ్చు' అని సీఎం పేర్కొన్నారు.

## ఏలూరు జిల్లా అధికారులను అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు జిల్లాలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి పర్యటన**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు ప్రత్యేక అభినందనలు**


**రూ. 734 కోట్ల విలువైన 3.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**




కూటమి ప్రభుత్వం వచ్చాక ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ఏపీలో మొదటిగా ఏలూరు జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా అధికారులు చూపిన చొరవను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు.

ఇవాళ ఏలూరు విఛేసిన రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం సేకరణపై మాట్లాడుతూ, ఏలూరు జిల్లాలో 49,022 మంది రైతుల నుంచి రూ. 734 కోట్ల విలువైన 3,58,924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం భేషుగ్గా ఉందన్నారు. సంబంధిత రైతులకు సొమ్ముకూడా చెల్లింపు చేయడం అభినందనీయమన్నారు.

-మిగతా2లో






# రక్తపు ముద్దలు తింటుంది ఎవరు ?

**ఉపాదిలో అవినీతిని అరికట్టేది ఎవరు?**

**పనికి పోకున్న ఉపాధి రికార్డులో మాత్రం ఉపాధి కూలి**

**ఏ గ్రామానికి వెళ్లిన తవ్వే కొద్దీ అవినీతి**

**లక్షలు కాజేసిన వారిపై చర్యలు ఏవి?**

**జిల్లా అధికారులు ఆదోనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**కొత్త అవినీతికి తెర లేపిన కూటమి అనుచరులు ?**

**మేము ఏమి చొప్పితే అదే వేదం అంటూ అధికారులపై ఒత్తిడి**

**పని గురించి తెలియకున్న పంతం కోసం పాకులట**




ఆదోని ప్రతినిధి,పల్లె వెలుగు

పేద ప్రజలకు కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో వలసలు నివారించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నారు. కానీ దీనిని కొంత మంది ఉపాధి హామీ సిబ్బందికి వరంగా మారింది అని చొప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.ఈ పథకాన్ని ఆగస్టు 2005 లో పార్లమెంట్ లో ఆమోదించగా ఇది ఫిబ్రవరి 2006 అమల్లోకి వచ్చింది.అప్పటి నుండి దేశంలోనే 625 జిల్లాలో ఈ పథకం అమలు చేస్తున్నారు.

-మిగతా2లో

## రాజకీయ నాయకులు ఆటో నగర్ వాసులకు

# ఇచ్చిన హామీలు హులక్కేనా.

**-రోడ్లు,కాల్వలు, వీధి దీపాలు,మంచినీరు లేక ఇబ్బందులు**

**-సాయంత్రం అయితే ఓ ఫ్యాక్టరీ వాసనతో ఇబ్బందులు.**

**-2019 లో వైసీపీలో చేరిన...2024 లో టిడిపి లో చేరినా పలితం శూన్యంగా.**

**ఓట్లు కావాలి...అభివృద్ధి అడిగితే నేతలు మౌనం.**





నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు

నంద్యాల ఆటో నగర్ కార్మికులు అంటే ఒక ప్రత్యేకత ఉంది.ఎలాంటి వాహనాలు రిపేర్లకు వస్తె కాదు అనే మాట అక్కడ ఉండదు.రాష్ట్రంలో ఆటో నగర్కు పేరు విజయవాడ.విజయవాడ తర్వాత అంత పేరు సంపాదించింది నంద్యాల ఆటోనగర్. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఆటో నగర్ వాసుల పరిస్థితి.ఆటో నగర్లో కళలో ఊహించని మెకానికులు ఉన్నారా అంటే అది నిజం.ప్రోత్సాహం లేక వారిలో ఉన్న నైపుణ్యం బయట పడటం లేదు.నేతలు,ప్రభుత్వం ఆదరణ లేకపోవడంతో ఆటో నగర్ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.

-మిగతా2లో

## రికార్డులు సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా టీడీపీ కార్యకర్తలకే సాధ్యం: నారా లోకేశ్

కోటి దాటిన టీడీపీ సభ్యత్వాలు

కార్యకర్తలకు బహిరంగ లేఖ రాసిన నారా లోకేశ్

నేడు టీడీపీ కోటి మందితో కూడిన కుటుంబంలా తయారైందని వెల్లడి

కార్యకర్తలే తమ బలం, బలగం అని ధీమా

2లో



# 2047 నాటికి రూ.347 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం

'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ వచ్చాయి. వికసిత్ భారత్ కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని 10 సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం' అని చెప్పారు. 'రాష్ట్రం 15శాతం వ ృద్ధిరేటు సాధించగలిగితే 2025-26లో జీఎస్‌డీపీ రూ.18.47 లక్షల కోట్లకు చేరుతుంది. ఇందులో 3.5శాతం అంటే రూ.64,646 కోట్లు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితికి లోబడి అప్పు తెచ్చుకోవచ్చు. అప్పులు, ఆదాయం కలిపి రూ.1,84,703 కోట్లు అందుబాటులోకి వస్తాయి, వ ృద్ధిరేటు పెరగడం వల్ల అదనంగా రూ. 20,645కోట్ల ఆదాయం కలుస్తుంది. అలాగే, 2029-30 నాటికి జీఎస్డీపీ రూ.32.30లక్షల కోట్లకు చేరితే, ఎఫ్‌ఆర్‌బీఎం కింద రూ.1,13,066 కోట్ల అప్పు తెచ్చుకోవచ్చు. అప్పు, ఆదాయం కలిపి రూ.3,23,046కోట్ల ఆదాయం చేతిలో ఉంటుంది. 15 శాతం వ ృద్ధిరేటుతో అదనంగా కలిసిన ఆదాయం రూ. 42,136 కోట్లకు చేరుతుంది' అని చంద్రబాబు వివరించారు.

**వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలు**

రాష్ట్రంలో గత ఐదేళ్లలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల ప్రగతి కుంటుపడిందని సీఎం చెప్పారు. '2014-19లో వ్యవసాయ రంగంలో 16.6శాతం వ ృద్ధి రేటు నమోదవగా, 2019-24లో అది 10.22 శాతానికి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ రంగంలో 15.86శాతం వ ృద్ధిరేటు సాధించాం. 2014-19లో పారిశ్రామిక రంగం 11.9 వ ృద్ధిరేటు సాధించింది. 2019-24లో ఇది 11.33శాతానికి తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.7శాతంగా ఉంది. 2014-19లో సేవారంగంలో 11.9శాతం వ ృద్ధి నమోదైంది. 2019-24లో ఇది 10.84 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ రంగంలో 11.7 శాతం వ ృద్ధి రేటు నమోదైంది. 2014-19లో 13.5 శాతంగా నమోదైన వ ృద్ధిరేటు 2019-24లో 10.32 శాతానికి తగ్గింది. ప్రస్తుతం 12.94 శాతానికి చేరుకుంది. 2014-19లో జాతీయ సగటు వ ృద్ధిరేటు 10.98 శాతం కంటే ఏపీలో అధికంగా (13.5్న) నమోదైంది' అని సీఎం పేర్కొన్నారు.

**తలసరి ఆదాయంలో ఏపీ ముందంజ**

పదేళ్ల నుంచి రాష్ట్రంలో నమోదవుతున్న తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉందని చంద్రబాబు చెప్పారు. '2018-19లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,54,031 కాగా, జాతీయ సగటు రూ.1,25,946 మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,68,653 కాగా జాతీయ సగటు రూ.2,00,162గా ఉంది' అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర జనాభా 2051 నాటికి 5.41 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్టు సీఎం చెప్పారు. '2011లో దేశ జనాభా 122.09కోట్లు ఉండగా రాష్ట్ర జనాభా 4.95 కోట్లుగా ఉంది. అప్పుడు దేశవ్యాప్త టీఎఫ్‌ఆర్ రేటు 2.34 కాగా, రాష్ట్ర టీఎఫ్‌ఆర్ రేటు 1.68గా ఉంది. 2026నాటికి దేశ జనాభా 143.24 కోట్లకు, రాష్ట్ర జనాభా 5.38కోట్లకు పెరుగుతుంది. 2046నాటికి దేశ జనాభా 161.79కోట్లకు, రాష్ట్ర జనాభా 5.42 కోట్లకు చేరుతుంది. అలాగే 2051నాటికి దేశ జనాభా 164.77కోట్లకు చేరితే, రాష్ట్ర జనాభా స్వల్పంగా తగ్గి 5.41కోట్లకు చేరుతుంది' అని పేర్కొన్నారు. 2051 నాటికి దేశవ్యాప్త టీఎఫ్‌ఆర్ 1.07కు తగ్గుతుందని, అదే సమయంలో రాష్ట్ర టీఎఫ్‌ఆర్ కూడా 1.07కు తగ్గుతుందని చంద్రబాబు వెల్లడించారు.

**జగన్ ఇలా ముంచేశారు** రాజధానిలో చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో చేపట్టిన జీఏడీ టవర్ల పిల్లర్లు ఇవి. గత ఐదేళ్ల జగన్ పాలనలో నిర్లక్ష్యానికి గురై వర్షపు నీటిలో మునిగిపోయాయి. ఇన్నేళ్లుగా ఇవి నిండా నీటిలో నానిపోతూనే ఉన్నాయి. కొన్ని రోజులుగా భారీ మోటార్లతో ఈ నీటిని తోడే పనిని చంద్రబాబు సర్కారు చేపట్టింది. గురువారం నాటికి నీరు దాదాపుగా తోడెయ్యగా జీఏడీ నిర్మాణాల పిల్లర్లు, పునాదులు ఇలా బయటకు కనిపించాయి

# ఉపాధి కూలీల చెమట చుక్కతో రక్తపు ముద్దలు తింటుంది ఎవరు?


కానీ ఆనాటి నుండి నేటి వరకు ఈ పథకంలో ఏడాది లో కుటుంబంలో జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి 100 రోజులు పని దినాలను అమలు చేస్తున్నారు..ఈ పనులను చూసుకోవడానికి ఉపాధి సిబ్బంది నియమించారు.జిల్లా వ్యాప్తంగా ఈ పనులు అన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో పీడి పర్యవేక్షణలో నిర్వహిస్తారు.మండల స్థాయిలో అయితే ఎంపీడీఓ అధ్యక్షతన ఎపివో ఆద్వర్యం, టెక్నికల్ అసిస్టెంట్ పర్యవేక్షణలో, గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు ద్వారా ఉపాధి జాబ్ కార్డ్ ఉన్న వారందరికీ పనులు కల్పిస్తారు...కానీ ఇక్కడే అసలు కథ మొదలు అవుతుంది..అధికారుల పనుల దగ్గరకు వెళ్లి రాకుండా ఏదో ఒక్క పని దగ్గర ఫోటో దిగి మిగతా పనులను ఆయా గ్రామాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు రాజకీయ అండ దండ లతో రెచ్చి పోయి.ఉపాధి కూలీల చెమట చుక్కతో రక్తపు ముద్దలు తింటున్నారు. జాబ్ ఉంటే నువ్వు పనికి వెళ్లకున్న ఉపాధి రికార్డ్ లో మాత్రం కూలీల గా నమోదు చేస్తున్నారు, అంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతోందో అందరికి అర్థం అవుతుంది.దీని ద్వారా గతంలో నుండి ఒక్క గ్రామంలో ఉపాధి పనుల్లో దొంగ మాస్టర్లు వేసుకొని లక్షలు అవినీతి సొమ్ము స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లు వారి ఖాతాలో వేసుకున్నారు అంటే ఏ స్థాయిలో అవినీతి జరిగిందో ఇట్టే అర్థం అవుతుంది...ఇప్పటికే ఇలాంటి అవినీతికి పాల్పడిన చాలా మందిని సామాజిక తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా సస్పెండ్ చేసి వారి నుండి రికవరీ కూడా చేసిన సందరలే ఉన్నాయి..కానీ అవి ఏమి లెక్క చేయకుండా అవినీతే లక్ష్యంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ముందుకు పోతూ వారి ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు...జిల్లా లో ఈ విధంగా ఉంటే ఇక ఆదోని మండలాల్లోని గ్రామాల్లో చుస్తే ఇంకా రెట్టింపు స్థాయి లో అవినీతి ఉందనీ చొప్పడానికి గతంలో చాలా మంది అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్లు ను అధికారులు తొలగించారు అంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం అవుతుంది.ఇలాంటి అవినీతిని అరికట్టేందుకు సర్కారు పటిష్ట చర్యలు ప్రారంభించారు..కానీ అరికట్టాల్సిన అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉన్నారో ?లేక అవినీతి సొమ్ములో భాగమో గాని రోజు వారి పనుల తనిఖీలో మాత్రం ఏ మాత్రం చూడడం లేదు అని తెలుస్తుంది.దీనితో స్థానిక మేటిలతో, ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కు అయి అందిన కాటికి దోచేస్తున్నారు.. ఈ అవినీతి భాగవతం ఆదోని మండలంలోని ఉన్న ఏ గ్రామ నికి వెళ్లిన అక్కడ ఉన్న స్థానిక ప్రజలు అధికారులకు తెలపడానికి సిద్దంగా ఉన్నా,అధికారులు మాత్రం గ్రామాల్లో జరిగే అవినీతిని ఏ మాత్రం పట్టించుకోకపోవడం తో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. గతంలో వైసీపీ ప్రభుత్వం లో చాలా అవినీతి జరిగిన అధికారులు వారి ఇచ్చే సొమ్ము కు ఆశ పడి చేతులు దులుపుకునేందుకు ఆరా, కొర గ్రామాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు ను తొలగించి ,మిగతా వారిని అలాగే కొనసాగిస్తారు అంటే ఏ స్థాయిలో అధికారులు వారితో కుమ్మక్కు ఉన్నారో అని ప్రజలు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.. 2006 లో మొదలు కొని ,నేటి వరుకు ఈ అవినీతి బాగవతని ఎవరు చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.అయితే మరీ విచిత్రం ఏమిటి అంటే 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది..అయితే కొన్ని గ్రామాల్లో కూటమి నాయకుల అనుచరులు ఉపాధి పనుల్లో కొనసాగుతున్నారు..కానీ గతంలో చేసి అవినీతి కంటే వీరు విచిత్రంగా కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్లా కున్న రికార్డుల్లోకి ఎక్కిస్తూ వింత అవినీతి తెరలేపారు అని చాలా మంది ప్రజలు ఆరోపిస్తున్నారు.. కొత్తగా పనిలోకి వెళ్లిన వారు



మాత్రం విచిత్ర ధోరణిలో అవినీతి చేస్తున్నారు..ఉదాహరణకు ఆదోని మండలంలోని కొన్ని గ్రామాల్లో కొత్త పనులు చేయిస్తున్న కూటమి నాయకుల పై పట్టు మని పది నెలల కాలేదు జిల్లా అధికారుల సమక్షంలో విచారణ చేశారు అంటే ఏ స్థాయిలో అవినీతి అదోనిలో జరుగుతోందో అర్థం అవుతుంది...అలాంటి గ్రామాలను స్థానిక ప్రజలు త్వరలోనే జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదులు చేస్తామని విలేకర్ల కూడా తెలిపారు అంటే అసలు కంటే కోసరే ఎక్కువ అన్నట్టు ఉంది...కూలి పోయేవారి కంటే బయట వారికే ఎక్కువ కూలి వేస్తుంటారు అని అర్థం.అలాగే పని గురించి ఏమి తెలియక పోయినా పతం కోసం పాకులాడుతూ మండల అధికారుల మీద మేము ఏమి చొప్పితే అదే వేదం అని కూటమి అనుచరులు అంటున్నారు అంటే అర్థం అవుతుంది .ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆదోని మండలం పై ప్రత్యక ద ృష్టి పెట్టి, ఉపాదిలో జరుగుతున్న అవినీతిని అరికట్టి,అసలు అయిన కూలీలకు న్యాయం చేయాల్సిన అవసరం లేక పోలేదు...కానీ మండలంలో జరుగుతున్న అవినీతి ని జిల్లా అధికారులకు తెలిపి మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారో? లేక వారు ఇచ్చే మాములతో సరిపెడుతారో వేచి చూద్దాం...

# రాజకీయ నాయకులు ఆటో నగర్ వాసులకు ఇచ్చిన హామీలు హులక్కేనా.

ఎన్నికలు వస్తె మాత్రం నేతలు ఆటో నగర్ వాసుల ఓట్లు అవసరం కానీ,గెలిచిన తర్వాత వారికి ఇచ్చినా మాట హుళక్కి అవుతుంది.రోడ్లు,కాల్వలు, వీధి దీపాలు,మంచినీటి సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారు.గెలిచిన నేతలను ఆటో నగర్ అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయండని అడిగితే నేతల నుంచి మౌనమే సమాధానం లభిస్తుంది.సాయంత్రం అవుతుందంటే ఆటో నగర్ వాసుల గుండెల్లో రైళ్లు పరగెడతాయి.ఓ ఫ్యాక్టరీ నుంచి వస్తున్న వాసనతో అనారోగ్య సమస్యల భారిన పడుతున్నారు.వివరాల్లోకి వెళితే 20 ఏళ్ల క్రితం పట్టణంలోని చామ కాల్వ సమీపంలో ఆటో నగర్ వాసులు ఉండేవారు.ప్రధాన రహదారి కావడం తరుచూ ప్రమాదాలకు గురయ్యేవారు.భారీ వాహనాలు మరమ్మత్తులకు వస్తుండడంతో తరచూ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడేది.ఆ ప్రాంతాల్లో ఉన్న వారందరూ ఒక కమిటీ ఏర్పాటుచేసుకుని తమ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు భూమా నాగిరెడ్డి ని కలిసి సమస్య పరస్కరించాలని కోరారు.భూమా నాగిరెడ్డి వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకొని వెళ్ళారు.భూమా కోరికను కాదనలేక వారి కోసం పట్టణ శివారులో ఆటో నగర్ ఏర్పాటుకు కొన్ని ఎకరాల స్థలం వారికి కేటాయించారు.ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో అసోసియేషన్ లో ఉన్న సభ్యులకు స్థలాలు కేటాయించారు.ఒకరొక్కరుగా మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోవడంతో ఆటో నగర్ నిండు కుండలా మారింది.అప్పట్లో ప్రభుత్వం ఆటో నగర్ వాసులకు మట్టి రోడ్లు,విద్యుత్ సౌకర్యం కల్పించింది.నాటి నుంచి నేటి వరకు అభివ ృద్ధికి నోచుకోలేకపోయింది.ఆటో నగర్ వాసుల కుటుంబాలకు చెందిన ఓట్లు దాదాపు 25 వేలు ఉండడంతో రాజకీయ నాయకుల కన్ను వారిపై పడింది.ఎన్నికలు వస్తె అన్ని పార్టీల నాయకులు వారితో కలిసి మాకు మద్దతు ఇస్తే ఆటో నగర్ అభివ ృద్ధికి క ృషి చేస్తామని చెప్పడంతో నేతల మాయ మాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించడం,నేతలు అభివ ృద్ధి నీ మరచిపోవడం రివాజుగా మారింది.2019 లో వైసిపి లో చేరితే అభివ ృద్ధి చెందుతుందని ఆశతో చేరినా మూడు కల్వర్టు లు మాత్రమే సాధించుకున్నారు.ఒక్క రోడ్డు వచ్చిన పాపన పోలేదు.వారి పరిస్థితి ఎలా ఉందంటే మరమ్మత్తులకు వచ్చే వాహనాలు ఆ రోడ్లకు భయపడి రాని పరిస్థితి నెలకొంది.కాసింత మరమత్తులు ఉండే వాహనాలు అక్కడికి పోతే ఇంకా పెద్దగా మరమ్మత్తులకు గురికావాల్సిందని కొందరు అటు వైపు వెళ్ళడం మానివేశారు.2024 లో కూటమి ప్రభుత్వంలో అయినా అభివ ృద్ధి జరుగుతుందని ఆశతో భారీ సంఖ్యలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ ప్రభుత్వంలో సైతం అభివ ృద్ధి జరగడం లేదని వాపోతున్నారు.అభివ ృద్ధి చేయాలని తమ వద్దకు వచ్చిన నేతల వద్దకు వెళితే మౌనమే సమాధానం వస్తుండడంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది.రోడ్లు,కాల్వలు, వీధి దీపాలు,మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు.ప్రధానంగా అరకొర వచ్చే పనులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేసి న వారికి ఒక ఫ్యాక్టరీ నుంచి వచ్చే వాసనతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.నేతలు ,అధికారులు ఇప్పటికైనా ఆటో నగర్ లో మౌలిక వసతులు కల్పిస్తారని ఆశిద్దాం.



# ఏలూరు జిల్లా అధికారులను అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్

3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ దానికి మిన్నగా ధాన్యం కొనుగోలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డిలను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి నేత ృత్వంలో పౌర సరఫరాల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. వీరందరిని ఈ సందరరేగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు సంవత్సరాల అనంతరం రైతులు నిజమైన సంక్రాంతిని సంతోషంగా జరుపుకున్నారని నాదెండ్ల అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చాలా సమర్థవంతంగా జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో సుమారు మరో 10 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తమ ద ృష్టికి తీసుకువచ్చారని, తప్పకుండా ప్రభుత్వం నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కూడా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లను అభినందించారు.

# రికార్డులు సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా టీడీపీ కార్యకర్తలకే సాధ్యం: నారా లోకేశ్

టీడీపీ సభ్యత్వాలు ఒక కోటి దాటిన నేపథ్యంలో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ప్రాణ సమానమైన కార్యకర్తలను అభినందిస్తున్నానంటూ బహిరంగ లేఖ రాశారు. పసుపు జెండా పవర్, పసుపు సైన్యం సత్తా కలిస్తే కోటి సభ్యత్వాలు అని పేర్కొన్నారు. రికార్డులు స ృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా టీడీపీ కార్యకర్తలకే సాధ్యమని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదును సూపర్ హిట్ చేసిన కార్యకర్తలు, ప్రజలు, సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు వివరించారు. "విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ గారు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతిపెద్ద కుటుంబంగా తయారైంది. సభ్యత్వం తీసుకుని తెలుగుదేశం కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఏపీ, తెలంగాణ, అండమాన్ సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్నారైలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యారు. గత రికార్డులు తిరగరాస్తూ, కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర స ృష్టించాం" అని నారా లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం అని పేర్కొన్నారు. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అని తెలిపారు. అధినేత చంద్రబాబు పార్టీలో ఏదైనా ముఖ్యమైన నిర?యం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తర్వాతే ప్రకటిస్తారని లోకేశ్ వెల్లడించారు. "మంచి నిర?యం తీసుకుంటే పొగిడేది మీరే... ఏదైనా నిర?యం నచ్చకపోతే ప్రశ్నించేది మీరే... అందుకే పార్టీలోని ప్రతి కార్యకర్త అధినేతే. కార్యకర్తల సంతోషమే చంద్రబాబుకు ఆనందం. ఆయన నాతో మాట్లాడిన ప్రతిసారి కార్యకర్తల ప్రస్తావన ఉంటుంది. ఇక, పార్టీలో లైఫ్ టైమ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అంటూ లోకేశ్ తన లేఖలో పేర్కొన్నారు.

# తాగు, తిను, ఊగు... సంక్రాంతికి కూటమి ప్రభుత్వం చేసింది ఇదే: పోతిన మహేశ్

**సంక్రాంతి సంబరాలను ఆర్గనైజ్ట్ క్రైమ్ గా మార్చారన్న పోతిన మహేశ్**
**కోడి పందేల్లో మహిళా బౌన్సర్లను కూడా పెట్టారని విమర్శ**
**పందేలను నిర్వహించిన ఎమ్మెల్యేలను పవన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్న**




సంక్రాంతి పండుగ సందరరేగా ప్రజలను కూటమి ప్రభుత్వం దోచుకుందని వైసీపీ నేత పోతిన మహేశ్ విమర్శించారు. సంక్రాంతిని అడ్డం పెట్టుకుని వేల కోట్లను దోచుకున్నారని ఆరోపించారు. సరదాగా జరిగే సంక్రాంతి సంబరాలను కేసినో స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కోడి పందేల బరులను ఏర్పాటు చేశారని... పందేల ద్వారా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు వేల కోట్లు సంపాదించారని దుయ్యబట్టారు. జూదం అధికారికమే అనే విధంగా సంక్రాంతి సంబరాలను ఆర్గనైజ్డ్ క్రైమ్ గా మార్చేశారని చెప్పారు. రికార్డింగ్ డ్యాన్సులు కూడా చేయించారని మండిపడ్డారు. తాగు, తిను, ఊగు అనే విధంగా సంక్రాంతిని కూటమి ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఐపీఎల్ మాదిరి కోడి ప్రీమియర్ లీగులు పెట్టారని విమర్శించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు కూడా కోడి పందేల్లో పాల్గొన్నారని మహేశ్ విమర్శలు గుప్పించారు. కోడి పందేల్లో మహిళా బౌన్సర్లను కూడా పెట్టారని మండిపడ్డారు. కోడి పందేలు ఆడుకోవచ్చని హోం మంత్రి అనిత పర్మిషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. దీనికి అనిత సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గోదావరి జిల్లాలకు దీటుగా క ృష? జిల్లాలో 320కి పైగా కోడి పందేల బరులు ఏర్పాటు చేశారని మహేశ్ చెప్పారు. స్కూళ్ల ప్రాంగణాల్లో కూడా బరులు ఏర్పాటు చేశారని అన్నారు. ఇదేం పాలన అని చంద్రబాబుని, పవన్ కల్యాణ్ ని జనాలు తిట్టుకుంటున్నారని తెలిపారు. అశ్లీల న ృత్యాలను ప్రమోట్ చేయడమేనా అభివ ృద్ధి అంటే అని ప్రశ్నించారు. పవన్ చెప్పే సనాతన ధర్మం అంటే... కోడి పందేలు, పేకాట, గుండాట ఆడటమేనా? అని అడిగారు. కోడి పందేలను నిర్వహించిన ఎమ్మెల్యేలను పవన్ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు.

# వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## -రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్

నంద్యాల ప్రతినిధి. జనవరి 15 .పల్లె వెలుగు ):నంద్యాల రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అభివ ృద్ధి కి క ృషి చేయాలని ఆయన కోరారు గురువారం నాడు ఉదయం 11 గంటలకు నంద్యాల లోని పద్మావతి నగర్ లో ముఖ్య నేతలతో చల్ల వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర్ల పరిస్థితి రోజురోజుకు దిగజారి ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని అన్నారు రాష్ట్రానికి వడ్డెరలు చాలా సేవలందిస్తున్నారని చాలీచాలని జీవిస్తున్నారని దుఠరేమైన జీవితాలు గడుపుతూ కొన్నిచోట్ల గ్రామాలలో వడ్డెర్లపై దాడులు జరుగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు వడ్డర్లకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో అభివ ృద్ధి జరగాలంటే ప్రధానంగా ఎస్టీ జాబితాలో చేస్తేనే న్యాయం జరుగుతుందని గతంలో నట సౌరభవుడు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు హయాంలో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ క్యాబినెట్లో తీర్మానం చేసి పార్లమెంట్ పంపడం జరిగిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న వి.పి సింగ్ అన్నివార్య కారణాలతో పడిపోవడం జరిగిందని ఆ రోజు నుండి ఈరోజు వరకు పోరాటాలు చేస్తున్న ఈ పాలక పార్టీలు పెడుతున్న వడ్డెరలకు రాజ్యాంగ పరమైన హక్కులను కాల రాస్తున్నారని ఆయన మండిపడ్డారు మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వరులు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వడ్డెరలను అభివ ృద్ధి కోసం ఎస్టి జాబితాలో చేసి బిల్లు అసెంబ్లీలో పెట్టి పాస్ చేసి పార్లమెంటు బిల్లు చేసి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన కోరారు మొన్న రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో రాష్ట్రంలో వడ్డెరలు మొత్తం కూటమి అంటే ఉండి అండగా నిలిచారని ఆయన ఈ సందఠరేగా గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు బిజెపి పార్టీ నాయకుడు చల్ల మధు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలు బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డే మంజుల సుబ్బరాయుడు వెంకటసుబ్బయ్య మంజుల సుబ్బరాయుడు ఆలమూరు వెంకటయ్య బాచుపల్లి చిన్న పాములేటి నరసింహ రాజు వెంకటేశ్వరరావు ముఖ్యమైన నాయకులు వడ్డెర మహిళలు పాల్గొన్నారు



# హరి నగరం సమీపంలో రెండు మోటార్ సైకిల్ ఢీ.



## ఇద్దరు కానిస్టేబుల్ లకు తీవ్ర గాయాలు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు.

రుద్రవరం ప్రతినిధి, జనవరి 16 పల్లె వెలుగు: మండలంలోని హరినగరం సమీపంలో బుధవారం రాత్రి రెండు మోటార్ సైకిల్ లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు కానిస్టేబుల్ లకు తీవ్ర గాయాలుగా మరో వ్యక్తి స్వల్పంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలకు బందోవస్తుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సంజామల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాముడు, దొర్నిపాడు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న చిన్న బాబు మోటార్ సైకిల్ పై ఆళ్లగడ్డ వైపు వస్తుండగా రుద్రవరం గ్రామానికి చెందిన రమణ, మరో ఇద్దరు వ్యక్తులు కలిసి మోటార్ సైకిల్ పై అహెూబిలం వైపు వెళ్తుండగా హరి నగర సమీపంలోని నవ అహెూబిలం కాంప్లెక్స్ దగ్గర రెండు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడగా రమణ స్వల్పంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. వీరిని 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.



# శిల్పానగర్ లో వార్డు పర్యటన నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో బొంతలా వీధి శిల్ప నగర్ ఏర్పడి 17 ఏళ్ళు పూర్తి కావస్తున్న గత పాలకులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ వార్డ్ పర్యటన నిర్వహించారు అందులో భాగంగా వారి ద ృష్టికి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి, కరెంటు తీగలు క్రిందకు వేలాడుతూ,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వ ృద్ధులకు ప్రమాదకర పరిస్థితి ఉందని తెలియజేశారు . అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ద ృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు అలాగే కాలనీ ఇళ్ల మధ్యలోనున్న స్థలంలో ఆమోదయోగ్య కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతిని స్వీకరించడం జరిగింది. ఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని బొంతలా వీధి శిల్పా నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించారు. ఈ సందఠరేగా వార్డు ప్రజలు నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు ఈ కాలనీ ఏర్పడి 17 ఏళ్ళు కావస్తున్న అక్కడ నివసిస్తున్న ప్రజల కొరకు కనీస సౌకర్యాలు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండిపోవడం, కరెంటు తీగలు క్రిందకు వేలాడుతూ ఉండటం,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వ ృద్ధులకు ప్రమాదకరంగా పరిస్థితి చూసి ఎన్ఎండి ఫిరోజ్ గారు ఈ సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తామని స్థానికులకు హామీనిచ్చారు. అదే విధంగా ఈ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్/ ఆట స్థలం/ఆమోద యోగ్యమైన కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి తెలియజేసీ పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డు ఇంచార్జి చిన్నంశెట్టి శ్రీనివాసులు , 10 వార్డు ఇంచార్జ్ ఎస్ అన్వర్ , కరీముల్లా , సింహాద్రి సురేష్ బాబు , పెద్ద మురళి , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , బింగుమల్లే శ్యాంసుందర్ గుప్తా , గొల్ల శంకర్ , ఆసిఫ్ , జబ్బర్ , ఖాదర్ భాషా , షాహిన్ భాష , హుస్సేన్ భాష , అక్తర్ , నూర్ భాషా , భవనాసి శ్రీధర్ , ఎల్లతల శ్రీనివాసులు , సంఘ శ్రీనివాసులు పాల్గొన్నారు.








# నలుగురిపై హత్యాయత్నం కేసు కొట్టివేత..!

## జడ్జి ముందు తనవాదనలు వినిపించిన అడ్వకేట్ టి. మధుసూదన్



కౌతాళం మండలంలోని వీర్లదిన్నె గ్రామంలో 2014లో జరిగిన దాడి కేసులో అప్పట్లో (4) నలుగురిపై ఐపిసి 307,354, 506 ,509 , ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ సెక్షన్ ల కింద నమోదైన కేసును కొట్టివేస్తూ ఆదోని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి యజ్ఞ నారాయణ గారు గురువారం తీర్పు చెప్పారు . ఈ కేసులోని నిందితుల తరఫున అడ్వకేట్ టి. మధుసూదన్ వారి వాదనలు వినిపించగా అది విన్న అసిస్టెంట్ సెషన్స్ జడ్జి యజ్ఞ నారాయణ గారు ఈ కేసులో సాక్ష్యాధారాలు రుజువు కానందువల్ల 4 (నలుగురి)ని నిర్దోషులుగా బాపురం మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు కాడప్పలను నిర్ధారించి కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇవ్వడం జరిగింది. 2014లో కౌతాళం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్లదిన్నె గ్రామంలో లక్ష్మీదేవి అనే మహిళలపై దాడి జరిగిందని అప్పట్లో కేసు నమోదయింది. ఈ సందఠరేగా అడ్వకేట్ టి మధుసూదన్ ను వారి బ ృందాన్ని నిర్దోషులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు శాలువా, పూలమాలతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు.. నగరంలో తెల్లవారుజామున నుంచే విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు, తగు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం ధర్మపేట, గాంధీనగర్, ఛత్రీబాగ్, బొంగుల బజార్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా కార్మికులు రక్షణ దుస్తులు, చేతులకు గ్లౌస్‌లు, కాళ్ళకు బూట్లు వంటివి ధరించాలని సూచించారు. ప్రజారోగ్యంతో పాటు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని పేర్కొన్నారు. తమకు కేటాయించిన కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చేంత వరకు ఉండొద్దని ఆదేశించారు.



# నంది పత్రిక క్యాలెండర్ ను, ఆవిష్కరించిన. ఎంపీడీవో డి. గోపికృష్ణ

జూపాడు బంగ్లా జనవరి 16 పల్లె వెలుగు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అక్షరమే ఆయుధంగా మలిచి అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్న నందిపత్రిక సేవలు అభినందనీయమని ఎంపీడీవో డి గోపిక ృష?, అన్నారు. నంది పత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందఠరేగా ఎంపీడీవో డి. గోపిక ృష?, పంచాయతీరాజ్ ఏఈ బషీర్ మాట్లాడుతూ నంది పత్రిక ప్రజా సమస్యలను కొత్తకోణాలతో వెలికితీస్తుందని, భవిష్యత్తులో ప్రజలకు మరింతగా చేరువై అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన పంథాను కొనసాగిస్తూ ప్రజల వెంట ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గౌరీ బాయ్, ఈసీ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (వినికిడి పరీక్ష యంత్రం) ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ విరాళం





### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు** ......కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అమీలియో హాస్పిటల్ కర్నూలు, డా.లక్ష్మీ ప్రసాద్, మూడు లక్షల 85 వేల రూపాయల విలువ గల వినికిడి పరీక్ష యంత్ర%శీ%) ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ ఆసుపత్రికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ యంత్రం అనేది నొప్పిలేని, నాన్‌వాసివ్ వినికిడి పరీక్ష చేసే యంత్రం ఇది వివిధ శబ్దాలులను వినగల వ్యక్తి సామర్థ్యాన్ని కొలుస్తుంది అని అన్నారు. రోగులకు వినికిడి లోపం సంభవించిందో లేదో తెలుసుకోవడానికి శస్త్రచికిత్సకు ముందు మరియు తర్వాత వారి వినికిడిని పర్యవేక్షించడానికి ఆడియోమెట్రీ పరీక్ష చేస్తారని అన్నారు. ఆసుపత్రికి వచ్చే సదరం పేషంట్స్ వారికి కూడా ఉపయోగిస్తామని అన్నారు. ఆడియోమెట్రీ పరీక్ష మిషన్ ఇవ్వడానికి ముందు కొచ్చిన డా. లక్ష్మీ ప్రసాద్ కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో ఇఎన్టి విభాగాలకు వీటిని అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.సీతారామయ్య, సీఎస్ఆర్ఎంఒ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఇఎన్టి హెచ్ ఓ డి, డా.వీరకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.హరికిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.శ్రీదేవి, డా.మమత, మరియు అమీలియో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డా.లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,తెలిపారు.

# నంద్యాల జిల్లాలలో మొబైల్ టవర్ల అభివృద్ధికి కృషి చేస్తాం




### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 16 పల్లె వెలుగు** ):బిఎస్ఎన్ఎల్ కర్నూల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ 2024- 26 రెండు సంవత్సరాల కాలానికి మొదటి సమావేశం స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు లు హాజరయ్యారు .నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివ ృద్ధి చేస్తామని అన్నారు. అదేవిధంగా ఇటీవల నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి నియమించిన టెలికాం అడ్వైజరీ కమిటీ ( టిఏసి) మెంబర్లు పెరుమాళ్ళ విజయ్ కుమార్, మోమిన్ గౌస్ లాజం, చింతిబోయిన శ్రీనివాసులు, ఆడిక మధు, కురువ రమేష్ లకు శుభాకాంక్షలు తెలిపి ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగానికి ఎంతగానో సపోర్టు చేస్తున్నదని, అత్యధిక బడ్జెట్ను బిఎస్ఎన్ఎల్ అభివ ృద్ధికి కేటాయించిందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు మొబైల్ సిగ్నల్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ముఖ్యంగా రోళ్ళపాడు లాంటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక ప్రాంతాలకు త్వరలో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయించడానికి క ృషి చేస్తానని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ అధికారుల ద ృష్టికి టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్లు ఏ ఊర్లో టవర్లు లేవు , ఎక్కడ సిగ్నల్ తక్కువగా ఉందన్న విషయాలు సమగ్రంగా ప్రజలను కలిసి ఒక నివేదిక తయారు చేసి ఇవ్వవలసిందిగా ఎంపీ సూచించారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివ ృద్ధి చేస్తాం :టీఏసి సమావేశానికి హాజరైన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ , కొత్తగా కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుండి నియమించబడిన టిఏసి మెంబర్లు బత్తిని జీవన్ కుమార్, కురువ మల్లికార్జున రెడ్డి, గురుభ చంద్రశేఖర్ , పర్ల భాస్కర్, కాపా రాఘవేంద్ర రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. టిఏసి సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ కు, ప్రజలకు మధ్యవర్తిత్వం వహించి టెలికాం సేవలు అభివ ృద్ధి చేయడానికి కీలకపాత్ర వహించడానికి మంచి అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించి మాట్లాడుతూ వికసిత భారత్ నినాదంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రంగాలలో అభివ ృద్ధి సాధించడానికి క ృషి చేస్తున్నారని, అలాగే ముఖ్యంగా టెలికాం రంగంలో అభివ ృద్ధి సాధించడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ సంస్థ తక్కువ ఖర్చుతో టెలికాం సేవలను అందిస్తున్నదని, మారుమూల గ్రామాలకు టెలికాం సేవలను విస్తరిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా బిఎస్ఎన్ఎల్ అధికారులకు తమ వంతు సహకారం అందిస్తామని , అధికారులు సమస్యలను తమ ద ృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి పనులు జరిగే విధంగా చేస్తామని తెలిపారు. ఇటీవలే కొన్ని గ్రామాలకు మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను కూడా కలవడం జరిగిందని తెలిపారు. సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను ఆదరించండి: ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్




జి. రమేష్ బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలో అందిస్తున్న టెలికాం సేవలను వివరిస్తూ, టిఏసి సమావేశానికి ఇద్దరు ఎంపీలు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , బిఎస్ఎన్ఎల్ సమస్యలను ఇద్దరు ఎంపీలు ద ృష్టికి తీసుకువచ్చి , ఎంపీల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు . ప్రజలకు చేరువగా అతి తక్కువ ఖర్చుతో సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను అందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న టిఏసి సభ్యులు తమ ప్రాంతాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. ప్రజలకు , బిఎస్ఎన్ఎల్ కు వారధిగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె .రాజేశ్వర రావు, ఐ .ఎఫ్. ఏ డి. శ్రీలత , ఏజీఎం ఆపరేషన్ పి. శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి. శ్రీను నాయక్ , ఏజీఎం డోన్ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్. చంద్రశేఖర్, ఏజీఎం ట్రాన్స్మిషన్ జి. వి .మురళీక ృష? , ఏజీఎం ప్లానింగ్ వి. జాన్సన్, ఇతర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు .

# ఉపాధి వేతన దారులకు పనులు కల్పించండి



### -లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు** ):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్, హౌసింగ్ మ్యాండేస్, సచివాలయ సర్వీసులపై వీడియో కానారేన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ కు సంబంధించి ఇంకా 16 లక్షల 5 వేల పని దినాలు కల్పించాల్సి ఉందని ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీఓ, ఎపిడి, ఎంపీడీఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని నిర్దేశించిన లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని మండలాలు, గ్రామాల వారీగా రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటూ మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ మ్యాండేస్ క్రింద 90 రోజుల పని దినాలు ఉపాధి వేతన దారులకు కల్పిస్తే దినసరి సరాసరి రేటు పెరుగుతుందన్నారు. మంజూరు చేసిన 850 గోకులం షెడ్ల నిర్మాణాలకు గాను 276 మాత్రమే పూర్తి చేశారని మిగిలిన పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ఇళ్ల నిర్మాణం కింద ఇటీవల నిర్దేశించిన 4,772 గ ృహ నిర్మాణాల లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ డిఈ, ఏఈ లను కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన ఎనిమిది రకాల సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ ద్వారా షెడ్యూల్డ్ కులాల డేటా ధ్రువీకరణ, తప్పిపోయిన పౌరుల మ్యాపింగ్, పాక్స్ కంప్యూటరీకరణ, కమ్యూనిటీ ప్రొఫైల్ నవీకరణ, ఎన్ పిసిఐ అనుసంధానం, హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ ప్రత్యేక శిబిరాలు,




స్కూల్ టాయిలెట్ల తనిఖీ, ఉద్యోగుల మ్యాపింగ్ తదితర సర్వేలను పూర్తి చేయాలన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగుల హాజరు ఇన్ టైం, అవుట్ టైం ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కానారేన్స్ లో డ్వామా పీడీ జనార్దన్ రావు, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# భద్రత మాసోత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో. జనవరి 16 . పల్లె వెలుగు** రోడ్డు భద్రత మాసోత్సవాలలో వాహన చోదకులను భాగస్వాములు చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సంబంధిత శాఖల అధికారులు వాహన చోదకులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యులను చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన అంశాలపై సంపూర? అవగాహన కల్పించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ని ధరించడం, హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం అలాగే కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడం వలన జరిగే అనర్థాలను వివరించి వాటికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ వివరించారు.



# ఆంజనేయ స్వామి దేవాలయం పునరుద్ధరణకు విరాళం

**చాగలమర్రి. జనవరి 16 పల్లె వెలుగు** చాగలమర్రి మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో స్థానిక పాత బస్టాండ్ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము పునర్నిర్మాణం లో ఉంది కనుక తన వంతు కైప వేంకటేశ్వర శాస్త్రి ఆధ్వర్యములో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ దేవస్థానం కమిటీ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డికి రెండు లక్షల యాభై వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యుడు నల్లంశెట్టి శేషాద్రి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవాలయము పునర్నిర్మాణం కొరకు ఆర్థికంగా విరాళంగా సహకరించిన వెంకటేశ్వర శాస్త్రి కి కమిటీ సభ్యుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.



# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయండి





## రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు చేపట్టండి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్

**కర్నూలు, పల్లె వెలుగు** ......అభివ ృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ తెలిపారు..గురువారం స్థానిక ప్రభుత్వ అతిథి గ ృహంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారితో కలిసి ఆయా శాఖల అభివ ృద్ధి కార్యక్రమాల పై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ సమీక్ష నిర్వహించారు..

ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు... అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టు లకు సంబంధించి ప్రాధాన్యత పరంగా ఏమి చేస్తే జిల్లాకు బాగుంటుందనే వివరాలను ఇవ్వాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు..

పల్లె పండుగ కింద ఇంకా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.. అలాగే ఆర్ అండ్ బి ద్వారా పాట్ హెూల్ ఫ్రీ కింద చేపడుతున్న రోడ్ల నిర్మాణానికి సంబంధించి గుంతలను పూడ్చే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. ఇతర శాఖలకు సంబంధించిన అభివ ృద్ధి పనులను కూడా నిర్దేశించిన గడువు లోపల పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు..

పుచ్చకాయలమాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ఇవ్వాలని, రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.....

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి పల్లె పండుగ కింద శాంక్షన్ చేసిన 830 పనులకు గాను 758 పనులను పూర్తి చేసి రాష్ట్రంలో 91 శాతం తో మొదటి స్థానంలో ఉన్నామని మంత్రి కి వివరించారు...ఆర్ అండ్ బి కి సంబంధించి 1074 కిలోమీటర్లకు గాను 884 కిలోమీటర్ల వరకు ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేసి 83 శాతం వరకు పనులను పూర్తి అయ్యాయని మంత్రికి వివరించారు.. మున్సిపాలిటీ పరిధిలో కూడా రోడ్ల మీద గుంతలు పూడ్చే పనులు జరుగుతున్నాయని, జనవరి చివరి నాటికి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు.. అదే విధంగా ఇతర శాఖలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫలితాలు సాధించేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు . సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# కౌన్సిలర్లు ఉద్యమం చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు** ):నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లకు ప్రభుత్వ అధికారులు విలువ ఇవ్వడం లేదు అసలు కౌన్సిల్ తీర్మానాలకు విలువ లేనప్పుడు సిగ్గు తో తలదించుకొని ఉద్యమం చేయాలి లేదా రాజీనామాలు చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మాజీ సిపిఎం నాయకులు ఎస్ మస్తాన్వలి డిమాండ్ చేశారు.పార్లమెంట్లో కానీ అసెంబ్లీలో గాని ఏదైనా సమస్యలను క్యాబినెట్ ఆమోదించిన తర్వాత లోక్సభ రాజ్యసభలో అలాగే రాష్ట్రంలో అయితే అసెంబ్లీ శాసనమండలిలో చర్చ జరిగిన తర్వాత ఆ తీర్మానాలను ప్రభుత్వ అధికార ప్రతినిధి మీడియా సెంటర్ ద్వారా అందరికీ తెలియజేస్తారు అలాగే ప్రభుత్వ అధికారి చీఫ్ సెక్రటరీ ఆయా శాఖలకు సంబంధించిన వారికి ఆ పనులు చేయమని అప్పజెప్తారు .ఇది అందరికీ తెలుసు అదే సాంప్రదాయం మున్సిపాలిటీలో కూడా ఉంది అయితే నంద్యాల మాత్రము అమలు జరగడం లేదు .నంద్యాలలో కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలను పాస్ అయిన వెంటనే కమీషనర్ కు చైర్మన్ అన్ని డిపార్ట్మెంట్లకు పంపండి అని తెలియజేయాలి అలా తెలియజేసుంటే ఆరో వార్డుకు సంబంధించిన మైనార్టీ సోదరుడు మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ ఇంటి పన్ను రద్దు అయినట్లు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.తెలిపిన ఆరు నెలల వరకు కూడా సంబంధిత అధికారులు డెవలత్ ఖాన్ కు ఎందుకు ఇవ్వలేదు ప్రజల తరఫున ఎన్నుకోబడిన కౌన్సిలర్లు చైర్మన్ ఐ అవార్డుల్లో వారి సమస్యలు తీర్మానం అయిన వెంటనే అధికారులకు తెలియజేసి ఆ పని చేయించి ఆ వ్యక్తికి పని పూర్తి చేసినాము తీసుకోండని చెప్పినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారు కానీ ఆ విధంగా చేయలేదు అని అర్థమవుతున్నది.నంద్యాల ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ కమిషనర్ ఆఫీసులో కూర్చుని చేసిన తీర్మానాలు ఏమైనా ఎంతవరకు వచ్చింది అని ఆ తీర్మానాలకు సంబంధించిన అధికారులను పిలిపించి అడిగి చేయకుంటే ఆదేశించి వెంటనే చేయించాలి. అదేవిధంగా ప్రజల తరఫున ప్రజల కోసం పనిచేస్తున్నామని చెప్పే చైర్మన్ కూడా నిరంతరము పర్యవేక్షణ చేస్తూ ఆ పనులు పూర్తి చేయాలి. ఆ విధంగా చేయకుండా గతంలో వారి ప్రభుత్వం ఉన్నందుకు అన్ని చెల్లుబాటు అయినవి ఇప్పుడు ప్రభుత్వాలు మారినాయి ఆరు నెలలు అయినది ఇప్పుడు కూడా దౌలత్ ఖాన్ ఇంటికి వెళ్లి పరామర్శించి సంబంధిత అధికారులను విచారిస్తానని చెప్పడం సిగ్గుచేటైన విషయం కాదా ఇది నంద్యాల ప్రజలు కౌన్సిలర్లు వైస్ చైర్మన్ లందరూ తలదించుకొని ఇటువంటి ప్రభుత్వ ప్రజా నిధులను ఎన్నుకున్నామా అని సిగ్గుపడుతున్న ఇంకా అధికారుల అవినీతికి అంతే లేదు అన్ని నాకు తెలిసి జరగాలని కమీషనర్ పూర్తిగా అవినీతిపరుడు అయినాడు ఆయననే కాదు టౌన్ ప్లానింగ్ అధికారులు సివిల్ ఇంజనీర్లు వాటర్ ఇంజనీర్లు కిందిస్థాయి కాంట్రాక్టు రెగ్యులర్ ఉద్యోగులు పనులేనిది పనిచేయరు చివరికి మాజీ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ దేశం సులోచన కౌన్సిల్లోనే మున్సిపాలిటీ పరువు తీస్తున్నారు.శానిటేషన్ వారి దగ్గర డబ్బులు తీసుకుంటున్నారు ఇదేం కర్మాన్ని ప్రశ్నించారు.ఇది నంద్యాలలో 100 ఏళ్ల చరిత్ర ఉన్న మున్సిపాలిటీ కథ సిగ్గు ఉంటే మున్సిపాలిటీ ముందు ధర్నా చేసిన వారు ధర్నాలు చేయించిన వారు గతంలో ఖాదర్ బాషా ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న శిల్పా మోహన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ విజయకుమార్ నంద్యాల చెరువు కట్ట దగ్గర అంటే మహానందికి పోయే రాస్తాల్లో ఉన్న భూమిని ఆక్రమించుకొని సంతకం చేయమంటే కమిషనర్ ఖాదర్బాధ చేయకుండా అప్పటి సబ్ కలెక్టర్ వ్రాత మూలకంగా ఆదేశిస్తే చేస్తానని చెప్పినాడు అప్పుడు ఆ కమిషనర్ను కొట్టలేదా నంద్యాల ప్రజలకు తెలియదా అక్కడ పనిచేస్తున్న కొత్తగా వచ్చిన ఉద్యోగులు కాకుండా పాత వారందరికీ తెలుసు వీరందరూ నీతి కబుర్లు చెబుతూ కమిషనర్ పైన దాడిని ఖండిస్తారు కమిషనర్ అవినీతి పైన ఖండించండి మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ పని చేయనందుకు తిరుగుబాటు చేయండి కౌన్సిలర్లకు చైర్మన్ వైస్ చైర్మన్ లకు అధికారులు ఇవ్వడం లేదు.అవినీతి పాల్పడుతున్నారని ఉద్యమించండి ఆ విధంగా కాకుండా నంద్యాల పరువును ప్రతిష్టను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి వద్దకు వెళ్లే విధంగా చేస్తున్నారు.ఇది సిగ్గుచేతన విషయం కాదా మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా వెంకటేశ్వర్లు అనే పెట్రోల్ బంక్ యజమానితో మంత్రి కూడా డబ్బులు ఆశిస్తారు వారి వద్దకు వెళ్లండని చెప్పినట్లు పెట్రోల్ బంకు వెంకటేశ్వర్లు చెప్పారు .అంటే రాజకీయ నాయకులు ఆ అధికార పార్టీ వైసీపీ పోయిన తర్వాత కూడా ఈ విధంగా నంద్యాల అవినీతి అక్రమాలతో మురికి కోపంగా మున్సిపాలిటీ మారింది మనం గమనిస్తే వైసీపీలో ఉన్న ఏడవ వార్డు మస్తాన్ బాబా అదే వార్డులో కౌన్సిలర్ వైసీపీ అభ్యర్థిగా గెలుపొందినడు అవినీతికి పాల్పడినాడు అక్రమ భూమి కబ్జా చేశాడని ఆయన పోస్టర్ ఏస్తే పోస్టర్ చించినారు గాని భూ కబ్జా పైన విచారణ చేయలేదు అంటే మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడుతున్నారా అని అతను ప్రత్యక్షంగా అందరికీ మీడియా ద్వారా తెలియజేశారు ఇటువంటి గొర్రెలు చాలా ఉన్నాయి ఇండ్లు కట్టుకున్న వారి వద్దకు వెళ్లి ఈ ఇండ్లు మున్సిపాలిటీ లోకి ఆక్రమించినారు అధికారులు పిలుస్తున్నారు.రమ్మనడం కిందిస్థాయి కాంటాక్ట్ ఉద్యోగులు సైతం వారితో లంచం తీసుకోవడం మేం మాట్లాడతామని వెళ్లిపోవడం జరుగుతుంది ఇదే నంద్యాల అంతట జరుగుతుంది.అందుకే నంద్యాల మున్సిపాలిటీలో ఒక ముస్లిం మరియు మాజీ సైనికుడు అయిన దౌలత్ ఖాన్ ను పక్కవార్డులలో ఉన్న ముస్లిం కౌన్సిలర్లు కూడా పరమార్శించలేదు



ఖండించలేదంటే అర్థమవుతుంది అవినీతి అసమర్థత అని ఇటువంటి నాయకులను ఎన్నుకోవడం మన దౌరాగ్య పరిస్థితి ఇప్పటికైనా నీతి నిజాయితీ ఉంటే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు వైసీపీ టిడిపి పార్టీ వారందరూ మా తీర్మానాలు అమలు చేయని అధికారులను ట్రాన్స్ఫర్ చేస్తారా వారి పైన కఠినంగా శిక్షించి వారు తీసుకున్న లంచాలతో నంద్యాల అభివ ృద్ధి చేయడానికి వారు తిన్న లంచం వసూలు చేస్తామని ఉద్యమం చేపడతారని అప్పుడే ప్రజాప్రతినిధుల ప్రతిష్ట నిలబెట్టుకున్న వారు అవుతారని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్ చేస్తున్నారు.మరియు దౌలత్ ఖాన్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా కోటి రూపాయలు ఇవ్వాలని దౌలత్ ఖాన్ డెత్ సర్టిఫికెట్ వెంటనే చేయించి ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయించాలని మంత్రివర్యులు ఫారుక్ కి డిమాండ్ చేస్తున్నాను.గతంలో అబ్దుల్ సలాం విషయంలో అందరం పోరాటం చేసినాము అప్పటి ప్రభుత్వం వెంటనే 25 లక్షలు మంజూరు చేయించి కుటుంబ సంబంధికులు కు ఇచ్చినారు వాస్తవంగా కుటుంబం అంతా చనిపోయింది అయినా ఇస్తూ వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి మరొకరికి అనంతపురం నుండి నంద్యాల కు ట్రాన్స్ఫర్ చేయించారు .మరి మీ ప్రభుత్వము దౌలత్వాన్ కుటుంబంలో ఆయన కుమార్తెకు ఉద్యోగం ఇప్పిస్తూ ఎక్స్గ్రేస్ వెంటనే ఇచ్చేట్లు చేస్తూ కౌన్సిలర్ల తీర్మానాన్ని అమలు చేయని అధికారులను చట్టపరంగా కఠినంగా శిక్షించి ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేస్తూ లేనియెడల మీ ఆలోచన విధానాన్ని మీ ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టుతూ గత ప్రభుత్వంలో ఉన్న పరిస్థితులను అవినీతిని ఎండగట్టు ఉద్యమం చేపడతానని నంద్యాల జిల్లా ఆవాజ్ కార్యదర్శి మరియు సిపిఎం మాజీ నాయకులు మస్తాన్వలి తెలిపారు.

# శివ స్వాములకు మండల దీక్ష ప్రారంభం



**చాగలమర్రి. జనవరి 16 . పల్లె వెలుగు** చాగలమర్రి మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో అతి పురాతన ఆలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుంచి 41 రోజులు మండల శివ దీక్షలు ప్రారంభం అయ్యాయి.ఆలయ ప్రధాన పూజారి నాగభూషణం అర్చకత్వంలో శివ స్వాములకు మాలాధారణ వేయడం జరిగింది.ఆలయ అధ్యక్షుడు వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం స్వామి వార్లకు పంచామ ృత అభిషేకం , శివ భక్త సమాజం ఆధ్వర్యములో భజన కార్యక్రమం జరుగును అని తెలిపారు.ప్రతి రోజూ గురుప్రసాద్ రెడ్డి దాత సహకారముతో మధ్యాహ్నం , రాత్రి బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి రోజూ సాయంత్రం కైప మధుసూధన్ శర్మ ఆధ్వర్యములో మంత్ర పుష్పం కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమములో శివ భక్త సమాజం స్వాములు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**-జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు**

**-నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి**




**నంద్యాల క్రైమ్. జనవరి 16 . పల్లె వెలుగు** ):జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల రోడ్డు రవాణా సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా సంస్థకు చెందిన డ్రైవర్లు మరియు వారి సిబ్బందితో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని మీరు చేసే ఒక చిన్న పొరపాటు వలన ప్రమాదంజరిగి మీరు కుటుంబం ప్రమాదంలో పడటమే కాకుండా ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని కావున మీరు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రతిరోజు టెలి కానారేన్స్ నందు రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని స్కూల్లో మరియు కళాశాలలో మరియు ముఖ్యమైన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ , కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెలోఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోవద్దని తెలియజేశారు.



# మిట్నాల గ్రామంలో డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా మిట్నాల గ్రామంలో డివైఎఫ్ఐ నూతన కమిటీ 20 మందితో ఎన్నుకోవడం జరిగిందని ఈ డివైఎఫ్ఐ కమిటీకి అధ్యక్ష కార్యదర్శులుగా వెంకట్ రాముడు, భాషను ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు ఏ. నాగరాజు, జిల్లా నాయకులు వి.బాల వెంకట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు ఏ. నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అదే విధంగానే ఎన్నికల్లో మేము వస్తే ముందుగా మెగా డీఎస్సీ ని విడుదల చేస్తామని చెప్పారు.కానీ ఇప్పుడు కాలయాపన చేస్తున్నారు.అదేవిధంగా కానిస్టేబుల్ ఈవెంట్స్ నిర్వహించడం లో కూడా చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని నిరుద్యోగులు తీవ్రంగా మోసం చేస్తున్నారని వారు తెలిపారు.అదే విధంగానే అధికారంలో రాకముందు అనేక మాయమాటలు చెప్పి ఇప్పుడు ప్రజలపై భారాలు మోపుతూ అన్ని పెంచుతున్నారు.ఈ మధ్యకాలంలో విద్యుత్తు బిల్లులు కూడా పెంచి ప్రజలపై మోపారు వీటన్నిటిపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు





తెలిపారు.అనంతరం డివైఎఫ్ఐ గ్రామ కమిటీని ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులుగా వల్లి భాష కార్యదర్శిగా ఏ వెంకటరమణ

ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు సుమంత్ సహాయ కార్యదర్శులుగా అశోకు వినోద్ ట్రెజరర్ గా బాలాజీ తో పాటు 40 మంది యువకులు పాల్గొన్నారు.

# పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలి

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**



**కర్నూలు పల్లె వెలుగు** నగర వ్యాప్తంగా పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సచివాలయ కార్యదర్శులతో సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికి 80,553 మంది పౌరులు ప్రభుత్వ రికార్డుల్లో లేరని, వారిని వెంటనే గుర్తించి ఆయా సచివాలయ పరిధిలో ఉన్నట్లు నిర్ధారించాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని, జాప్యం చేయకుండా సిబ్బంది పకడ్బందీగా సర్వే నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, అధికారులు సాదిక్, ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 7 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.





## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 229 మంది అభ్యర్ధులు ఎంపిక.

**కర్నూలు పల్లె వెలుగు** .....పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 7 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 320 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 251 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 154 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 225 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 7 వ రోజు 229 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# .కొత్తూరు సుబ్బరాయునిలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు - ఘనంగా గ్రామోత్సవం..



**నంద్యాల జిల్లా:-పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామం జనవరి 16 పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రం నంద్యాల జిల్లా, పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధానంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఘనంగా గ్రామోత్సవము నిర్వహించ బడినది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళ వారం ఆలయ కార్యనిర్వాహణాధికారి రామక ృష? వారి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి,నారాయణస్వామి, సురేష్ శర్మ, రోహిత్ శర్మ, క ృష?య్య స్వామి వారు మూలవిరాట్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల పూజలు, అభిషేకములు, అర్చనలు, విశేష అలంకరణ తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం హాజరైన అశేష భక్తజనము గ్రామప్రజలు భక్తుల సమక్షంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మూల విరాట్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి భాజా భజంత్రీలు డప్పు, మంగళ వాయిద్యములు, బాణా సంచారం మహిళల కోలాటం, వివిధ సాంస్క ృతిక కార్యక్రమములతో గ్రామ పురవీధుల గుండా ఈ మొత్సవము అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రములు గ్రామ నాయకులు మింటరి సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసరెడ్డి. గ్రామ ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించండి



## డిసెంబరు 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమని, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమని వాహనదారులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు పల్లె వెలుగు** ......గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, బ్యారికేడింగ్, వైట్ వాష్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..అలాగే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, సీటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు ..ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 30 నుండి 45 నిమిషాల లోపు సాంస్క ృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను క్రోడీకరించి సందేశాన్ని రూపొందించాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ సమాచార శాఖ అధికారిని ఆదేశించారు..అదే విధంగా పరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ ఓ ను ఆదేశించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సిఫార్సు చెయ్యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు



# బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం

**కర్నూలు, నంద్యాల జిల్లాలలో మొబైల్ టవర్ల అభివృద్ధికి కృషి చేస్తాం . ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి.**




**కర్నూలు పల్లె వెలుగు** బిఎస్ ఎన్ఎల్ కర్నూల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ 2024-26 రెండు సంవత్సరాల కాలానికి మొదటి సమావేశం స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ నందు గురువారం రోజున జరిగింది.

ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మరియు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరయ్యారు .నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివ ృద్ధి చేస్తాం : ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇటీవల నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి నియమించిన టెలికాం అడ్వైజరీ కమిటీ ( టిఏసి) మెంబర్లు పెరుమాళ్ళ విజయ్ కుమార్, మోమిన్ గౌస్ లాజం, చింతిబోయిన శ్రీనివాసులు, శ్రీ ఆడిక మధు, కురువ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. మరియు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగానికి ఎంతగానో సపోర్టు చేస్తున్నదని మరియు అత్యధిక బడ్జెట్నుబిఎస్ఎన్ఎల్ అభివ ృద్ధికి కేటాయించిందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు మొబైల్ సిగ్నల్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు . ముఖ్యంగా రోళ్ళపాడు లాంటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక ప్రాంతాలకు త్వరలో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయించడానికి క ృషి చేస్తానని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ అధికారుల ద ృష్టికి టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్లు ఏ ఊర్లో టవర్లు లేవు , ఎక్కడ సిగ్నల్ తక్కువగా ఉందన్న విషయాలు సమగ్రంగా ప్రజలను కలిసి ఒక నివేదిక తయారు చేసి ఇవ్వవలసిందిగా సూచించారు.

కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివ ృద్ధి చేస్తాం

టీఏసి సమావేశానికి హాజరైన కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ , కొత్తగా కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుండి నియమించబడిన టిఏసి మెంబర్లు శ్రీ బత్తిని జీవన్ కుమార్, కురువ మల్లికార్జున రెడ్డి, గురుభ చంద్రశేఖర్ , పర్ల భాస్కర్, కాపా రాఘవేంద్ర రెడ్డి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. టిఏసి సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ కు మరియు ప్రజలకు మధ్యవర్తిత్వం వహించి టెలికాం సేవలు అభివ ృద్ధి చేయడానికి కీలకపాత్ర వహించడానికి మంచి అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించారు. మరియు మాట్లాడుతూ వికసిత భారత్ నినాదంతో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ అన్ని రంగాలలో అభివ ృద్ధి సాధించడానికి క ృషి చేస్తున్నారని అలాగే ముఖ్యంగా టెలికాం రంగంలో అభివ ృద్ధి సాధించడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ సంస్థ తక్కువ ఖర్చుతో టెలికాం సేవలను అందిస్తున్నదని మరియు మారుమూల గ్రామాలకు టెలికాం సేవలను విస్తరిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా బిఎస్ఎన్ఎల్ అధికారులకు తమ వంతు సహకారం అందిస్తామని , అధికారులు సమస్యలను తమ ద ృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి పనులు జరిగే విధంగా చేస్తామని తెలిపారు. ఇటీవలే కొన్ని గ్రామాలకు మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖ ను కూడా కలవడం జరిగిందని తెలిపారు .

సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను ఆదరించండి: ఈ సందరరేగా బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలో అందిస్తున్న టెలికాం సేవలను వివరిస్తూ, టిఏసి సమావేశానికి ఇద్దరు ఎంపీలు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , బిఎస్ఎన్ఎల్ సమస్యలను ఇద్దరు ఎంపీలు ద ృష్టికి తీసుకువచ్చి , ఎంపీల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు . ప్రజలకు చేరువగా అతి తక్కువ ఖర్చుతో సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను అందరూ ఆదరించాలని కోరారు . ఈ సందరరేగా సమావేశంలో పాల్గొన్న టిఏసి సభ్యులు తమ ప్రాంతాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. ప్రజలకు , బిఎస్ఎన్ఎల్ కు వారధిగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె .రాజేశ్వర రావు, ఐ .ఎఫ్. ఏ డి. శ్రీలత , ఏజీఎం ఆపరేషన్ పి. శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి. శ్రీను నాయక్ , ఏజీఎం డోన్ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్. చంద్రశేఖర్, ఏజీఎం ట్రాన్స్మిషన్ శ్రీ జి. వి .మురళీక ృష? , ఏజీఎం ప్లానింగ్ వి. జాన్సన్ మరియు ఇతర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో నెట్వర్క్ సిగ్నల్స్ సరిగా అందక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు- కురువ.రమేష్






**పాములపాడుజనవరి-16 పల్లె వెలుగు** కర్నూలు పట్టణంలోని, బి.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయంలో,ఉమ్మడి కర్నూలు(నంద్యాల)జిల్లాల టెలికాం అడ్వైజరీ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు సభ్యురాలైన డాక్టర్ బైరెడ్డి శబరి, మరియు కర్నూలు జిల్లా పార్లమెంట్ సభ్యుడైన బస్తిపాటి. నాగరాజు, టెలికం ఆఫీసర్లు, టెలికాం సభ్యులు పాములపాడు కురువ.రమేష్, మిగతా సభ్యులు సమావేశాన్ని హాజ కావడం జరిగింది. ఈ సందరమ్ముగా తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల యువ నాయకుడు %ు% టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ కురువ.రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న నెట్ వర్క్, టవర్స్, సిగ్నల్స్, టెక్నికల్ సమస్యలు ముఖ్యంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందికొట్కూరు నియోజవర్గంలోని, శ్రీశైలం నియోజకవర్గంలోని కొత్తపల్లి, పాములపాడు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు, నందికొట్కూరు మరియు ఓర్వకల్లు మండలాలలో, వీటికి అనుకొని ఉన్న ఇతర మండలాల్లో, అనేక గ్రామాల్లో, సమస్యలు ఎదురవుతున్నాయని తెలియజేయడం జరిగింది. దీనివలన ప్రజలకు ఇంటర్నెట్ సరిగా రాకపోవడం వలన వాట్సాప్, ఫేస్బుక్, మెసేజ్ పంపడానికి చాలావరకు ఇబ్బంది పడుతున్నారని, వారి పనులు కావడం లేదని కావున తక్షణమే స్పందించి, పరిష్కరించాలని కోరడం జరిగింది. టెలికం అధికారులు మాట్లాడుతూ నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి పనుల వలన సిగ్నల్స్ ప్రాబ్లం ఉండేది వాస్తవమే అని త్వరలో ఈ సమస్యను పరిష్కరించి వినియోగదారులకు మంచి సేవలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

సామాజిక సేవ చేస్తున్న ప్రభుత్వ బిఎస్ఎన్ఎల్ సంస్థను ఆదరించండిరమేష్ ఈ సందరరేగా బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలో అందిస్తున్న టెలికాం సేవలను వివరిస్తూ, టిఏసి సమావేశానికి ఇద్దరు ఎంపీలు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , బిఎస్ఎన్ఎల్ సమస్యలను ఇద్దరు ఎంపీలు ద ృష్టికి తీసుకువచ్చి, ఎంపీల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు. ప్రజలకు చేరువగా అతి తక్కువ ఖర్చుతో సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను అందరూ ఆదరించాలని కోరారు.

ఈ సందరరేగా సమావేశంలో పాల్గొన్న టిఏసి సభ్యులు తమ ప్రాంతాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. ప్రజలకు, బిఎస్ఎన్ఎల్ కు వారధిగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.రాజేశ్వర రావు, ఐ.ఎఫ్.ఏ-డి.శ్రీలత , ఏజీఎం ఆపరేషన్ పి. శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి.శ్రీను నాయక్, ఏజీఎం డోన్ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్.చంద్రశేఖర్, ఏజీఎం ట్రాన్స్మిషన్ జి. వి .మురళీక ృష? , ఏజీఎం ప్లానింగ్ వి.జాన్సన్, ఇతర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, నంద్యాల జిల్లాలోని టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్లు పేరుమాళ్ల.విజయ్ కుమార్, మోమిన్ గౌస్ లాజం, చింతిబోయిన శ్రీనివాసులు, అడిక.మధు కురువ రమేష్, కర్నూలు జిల్లాలోని, టెలికాం అడ్వైజరి మెంబర్లు బత్తిని.జీవన్ కుమార్, కురువ.మల్లికార్జున రెడ్డి,చంద్రశేఖర్, పర్ల భాస్కర్, కాపా.రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.







## ఘనంగా పారువేట ఉత్సవం

**కొత్తపల్లి : జనవరి 16 పల్లె వెలుగు** మండల కేంద్రమైన కొత్తపల్లె గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు 16.01.2025- గురువారం రోజున సాయంత్రం 04:30.గంటల సమయానికి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నందీశ్వరుని పల్లకిలో కూర్చోబెట్టి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పారువేట ఉత్సవ మంగళవాయిద్యాలు నడుమ ఈవో యం. కార్తీక్ రాజ్ కార్యనిర్వహణాధికారి,ఆలయ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పురోహితుడు యాదవేని లక్ష్మీనరసయ్య ఆలయం మాజీ పురోహితుడు ఉమామహేశ్వర శర్మ శర్మ ఆలయ అర్చకుడు మల్లికార్జున ఆచారి, శ్రీనివాసు ఆచారి, ఆధ్వర్యంలో మరియు భక్తబ ృందం ఆలయ సిబ్బందితో

పారువేట గొర్రె ఉరుకుడు పందాలు జరిగాయి పారువేట గొర్రెను కొత్తపల్లె గ్రామానికి చెందిన కల్లూరి చిన్న జమ్మన్న కుమారుడు శివ అనే యువకుడు పట్టుకొని విజేత నిలిచాడు గ్రామ సర్పంచ్ బుర్రబోయిన లక్ష్మీదేవి బుర్రబోయిన మోహన్ యాదవ్ చేతుల మీదుగా 3 తులాల వెండి బహుమతిగా ఇచ్చారు. ఇతనికి ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు ఆలయ యూత్ సభ్యులు తదితరులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజల పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## సిమెంట్ నగర్ కోదండ రామ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.



**బేతంచెర్ల జనవరి 16 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామములో కోదండ రామ స్వా మి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు గురువారం నాడు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ ముక్క కనుమ పండుగను పురస్కరించుకొని దేవాలయ వేద పండితుల మంత్రో చ్చరణములతో, అభిషేఖాలు మహా మంగళ హారతులు నిర్వహించి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శిరివెళ్ళ మండలం ఇసుకపల్లె గ్రామ శాఖలో పార్టీ పతాకావిష్కరణ



**సిరివెళ్లలి పల్లె వెలుగు** సిపిఐ శత జయంతి ఉత్సవాల సందరరేగా శిరివెళ్ళ మండలం ఇసుకపల్లె గ్రామ శాఖలో పార్టీ పతాకావిష్కరణ సిపిఐ తాలూక కార్యదర్శి కే.భాస్కర్ గారు ఆవిష్కరణ చేయగా సిపిఐ శాఖ సహాయక కార్యదర్శి జి.మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేషనల్ మాజీ ప్రసిడెంట్ పి.మురళీధర్ గారు.సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆర్.సామెలు గారు.జిల్లా మహిళ సమాఖ్య నాయకురాలు టి.మహేశ్వరమ్మ గారు సిపిఐ సీనియర్ నాయకులు కే.నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు.

**ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ.**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేదల సమస్యలపై అలుగుపెరుగని పోరాటం నిర్వహించి ప్రజలకు లక్షలాది ఎకరాలు భూ పోరాటాల ద్వారా భూములను.ఇప్పించిన ఘనత దక్కుతుందని అన్నారు.ఇసుకపల్లె గ్రామం అభివ ృద్ధిలో ఆమడ దూరంలో ఉంది అని గ్రామంలో నెలకొన్న సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో కలసి వచ్చే పార్టీలతో. భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుకుంటామని పై నాయకులు తెలిపారు. అలాగే ఇసుకపల్లె గ్రామంలో కూడా అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు.కుటుంబానికి 3 ఎకరాలు సాగు భూమి ఇవ్వాలని.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని.పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే.పాములేటి కే.పెద్దిరెడ్డి పి.పుల్లయ్య యస్.రామలింగం జి.దాసరయ్య జి.చిన్న మద్దిలేటి పి.నరేష్ డి.మహానంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం

**దొర్నిపాడు జనవరి 16 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు అంకాలమ్మ గుడి ఆవరణ యందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి సౌజన్యంతో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కళా జాతర వారిచే పాటలు రూపంలో ప్రజలకు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొర్నిపాడుఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలో మండలాల్లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్థాపించినట్లు వారు తెలిపారు వీటి ద్వారా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు ఆర్థిక ఆర్థిక అక్షరాస్యతనుపెంపొందించడానికి ఆర్థిక మోసం అరికట్టడానికి ,ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరుగుతుందని వారన్నారు అప్పు ఇచ్చు వారిని గురించి ముందుగా బాగా తెలుసుకోవాలని అదేవిధంగా అన్ని వివరాలు తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు ఏ పని నిమిత్తం అప్పు తీసుకున్నారు దానికి మాత్రమే ఖర్చు పెట్టాలని అన్నారు మీరు తీసుకున్న మొత్తాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించండి సమయానికి తిరిగి చెల్లించాలని వారు అన్నారు జాగ్రత్తగా దాహితంగా బాధ్యతాయుతంగాఉండాలని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజలు నారాయణ కళాజాతర బ ృందం వారు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ శానిటైజ్ వర్కర్లకు జీతాలు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం అమలు చేయాలి



నంద్యాల ప్రతినిధి. జనవరి 16 . పల్లె వెలుగు ):జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే సెక్యూరిటీ శానిటైజ్ వర్కర్లకు ప్రభుత్వం జీవో ప్రకారం జీతాలు చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షు రాళ్ళ సుశీలమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలోని జిల్లా ప్రాంతీయ సామాజిక ప్రభుత్వ ఆసుపత్రులలో జూన్ 2021 నుండి శానిటేషన్ సెక్యూరిటీ చెద పురుగుల నివారణ విభాగాలు నిర్వహిస్తున్న కాంట్రా క్ట ఏజెన్సీ లు ఆయా సిబ్బందికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనం చెల్లించుట లేదని అందులో భాగంగా శానిటేషన్ చద పురుగుల నివారణ సిబ్బందికి జీవో 549 ప్రకారం రూ 16000 గాను ఒప్పంద నియమ నిబంధ నలకు వ్యతిరేకంగా అతి తక్కువ వేతనం చెల్లిస్తు న్నారు.అలాగే ప్రావిడెంట్ ఫండ్ 24% జమ చేయా ల్సింది అతి తక్కువ శాతం మాత్రమే జమ చేస్తూ పిఎఫ్ ఈఎస్ఐ చట్టాల్ని ఉల్లంఘి స్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా సెక్యూరిటీ గార్డులకు జీవో 43 ప్రకారం వీడిఏ కలిపి రూ 12 900 చెల్లిం చాల్సి ఉంది కానీ రూ 8300 మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ కూడా అతి తక్కువ శాతంతో జమ చేస్తూ అన్యాయం చేస్తున్నారని కార్మికులకు చట్ట ప్రకారం కల్పించబడిన సెలవులు యూనిఫారం వంటి కనీస సౌకర్యాలు అమలు జరిపించకుండా అనారోగ్యాల పాలు చేస్తున్నారు. కావున అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి న్యాయం జరిగే వరకూ ఆయా ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి డిపాజిట్లు నిలిపివేయాల్సిందిగా భవిష్యత్తు లో కార్మికులు ఆందోళన కార్యక్రమం సన్నద్ధమ వుతున్నామని వారికి కాంట్రాక్టు యాజమాన్యం సహకరించవలసిందిగా కోరుతున్నామని పై నాయకులు తెలిపారు.

## వెలుగు సిబ్బంది పై కేసు నమోదు చేయాలి - ధర్నా సిపిఎం సిఐటీయు.





బేతంచెర్ల జనవరి 16 పల్లె వెలుగు . బేతంచెర్ల మండలంలో పొదుపు సంఘాల బుక్ కీపర్స్ పై వేధింపులు ఆపాలని, బేతంచెర్ల పట్టణం పాత బస్ స్టాండ్ దగ్గర రోడ్డు పై బైటాయించి,సిపిఎం, సిఐటీయు నాయకులు ధర్నా చేశారు. అలాగే ఆర్ఎస్. రంగాపురం గ్రామము బుక్ కీపర్ లక్ష్మిని వెలుగు ఆఫీసు దగ్గరకు వెళ్ళినప్పుడు, లక్ష్మీతో, ఎపిఎం మాట్లాడుతూ, మిమ్మల్ని తొలగించాముకదా ! మళ్ళీ ఎందుకు వచ్చారు ?. అని అన్నారని, ఎపిఎం అన్న మాటలకు మనస్తాపం నకు గురై,లక్ష్మి పేడ రంగు తాగి అపారక స్థితి లోకి వెళ్ళింది.ఈ విషయం తెలుసుకున్న వారు హుటాహుటిన లక్ష్మిని ఆస్పత్రికి తలరించారు. అందు కొరకై ఎపిఎం, వెలుగు సిబ్బంది పై కేసు నమోదు చేయాలని ధర్నా చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు వై ఎల్లయ్య, వై వెంకటేశ్వర్లు, మధు శేఖర్, మరియు బుక్ కీపర్స్ సంఘం నాయకులు కార్యకర్తలు ఈ ధర్నా కార్యక్రమలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2వ వారంలో ఎస్. యానాంలో జర్నలిస్ట్ బీచ్ వాలీబాల్ పోటీలు



అమలాపురం, ప్రతినిధి జనవరి 16పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ వారంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఎస్. యానాం బీచ్ లో బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ ప్రకటించారు. గురువారం అమలాపురంలో ఆయన ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి వారి పూజా వస్త్రం, పవిత్ర మాలతో ఎంఎల్ఏ ఆనందరావును జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ సత్కరించారు. అనంతరం ఎస్. యానాం బీచ్ ను ప్రసాద్ సందర్శించారు. ఈ సందరరేగా వచ్చే నెల రెండవ వారంలో ఎస్. యానాం బీచ్ లో జర్నలిస్టులతో రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహించాలని నిర?యించారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, తెలుగు రాష్ట్రం దినపత్రిక ఎడిటర్ అయితాబత్తుల రాజశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత సూత్రాలు పాటిద్దాం...ప్రమాదాలను అరికడదాం,



### రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి,

ఆత్మకూరు జనవరి16 పల్లె వెలుగు వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూత్రాలు పాటిస్తే సురక్షితంగా అనుకున్న గమ్యానికి చేరుకోవచ్చని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్,సత్యనారాయణ రెడ్డి, అన్నారు, గురువారం రోడ్డుభాగంగామాసోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండులో డిపో మేనేజర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ అద్దె డ్రైవర్లకు అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందరరేగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలనుతగ్గించేందుకు ప్రభుత్వం రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత సూత్రాలపై, ప్రమాదాలపై ఆవాహన కలిగించేందుకు శ్రీకారం చెప్పిందని అన్నారు, జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, వాహనదారులు ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు, ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం వహిస్తారని ఇన్సూరెన్స్ ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలుస్తుంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు, పిల్లలపై ప్రేమతో తల్లిదండ్రులు పరిమితికి మించి బరువు గల మోటార్ సైకిళ్లను ఇప్పించడం మైనర్ తీరక ముందే పిల్లలకు బైకులు ఇవ్వడం వల్ల మీ చేతులా మీ పిల్లలను పోగొట్టుకున్న వారవుతారని అన్నారు, బైకుపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, మద్యం సేవించి వాహన నడపడం, లాంటివి ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు, అద్దె బస్సుల డ్రైవర్లు మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్నారని ఆరోపణలు వచ్చాయని ప్రతి ఒక్కరు డ్రైవర్ బాధ్యతగా రోడ్డు భద్రత సూత్రాలు పాటించాలన్నారు, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూత్రాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు బాధ్యతగా క ృషి చేయాలని కోరారు, అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత సూత్రాల ప్రతిజ్ఞను చేయించారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## అందరికీ చదువు ఎంతో ముఖ్యం



కొత్తపల్లి : జనవరి 16పల్లె వెలుగు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయము నందు ఉల్లాస్ కు సంబంధించి ప్రతి ఒక్కరికి చదువు ఎంతో ముఖ్యమని వాలంటీర్స్ ట్రైనర్స్ కి అవగాహన కార్యక్రమాన్ని ఏరియా కోఆర్డినేటర్ ఎం. పుల్లయ్య అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా పుల్లయ్య మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశమును , వాలంటీర్స్ టీచర్స్ అభ్యాసకుల పట్ల ఏ విధంగా ఉండాలి, ఎలా మాట్లాడాలి అని చెప్తూ, చదువుతో పాటు, లెక్కలు మరియు ఆర్థిక అక్షరాస్యత గురించి తెలియజేస్తూ పుస్తకాల ద్వారా మరియు వీడియోల ద్వారా వాళ్లకు చూపించి చెప్పాలి అని సూచించారు అదేవిధంగా ఎ ఓ సాగర్ మాట్లాడుతూ మనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని చెప్పడం జరిగింది అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమాజం పట్ల మనకున్నటువంటి రెస్పాన్సిబిలిటీ గురించి తెలియజేస్తూ, వాలంటీర్ టీచర్స్ మీరు అభ్యాసకులుగా చక్కగా చదువు నేర్చుకోగలిగినటువంటి వాతావరణాన్ని , ఓపిక ను మీరు పొంది ఉండాలి అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సీసీలు, వాలంటీర్ టీచర్స్ హాజరు కావడం జరిగినది.



## యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేశ్ అభినందనలు

### ఇవాళ ఉండవల్లి వచ్చిన యంగ్ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ తో మర్యాదపూర్వక భేటీ నితీశ్ ను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించిన లోకేశ్

ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్ లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు వాడి సత్తా చాటిన నితీశ్ ను మంత్రి లోకేశ్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహిక క్రీడాకారులకు నితీశ్ స్పూర్తిగా నిలిచాడని కొనియాడారు. నితీశ్ ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందరరేగా నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందని అన్నారు. అయితే అందులో క్రికెట్ ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీశ్ తదితరులు ఉన్నారు. నితీశ్ ఇవాళ ఉండవల్లిలో ఏపీ సీఎం చంద్రబాబును కలవడం తెలిసిందే. చంద్రబాబు చేతుల మీదుగా నితీశ్ రూ.25 లక్షల చెక్ అందుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్ లో నితీశ్ సెంచరీ సాధించడంతో ఆంధ్రా క్రికెట్ సంఘం రూ.25 లక్షల నజరానా ప్రకటించింది.



# గోరంట్ల లో వైసీపీకిబిగ్ షాక్





## 42 వైసీపీ కుటుంబాలు టీడీపీ లో చేరిక

**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 16 పల్లె వెలుగు** గోరంట్ల మండలం రెడ్డిచేరువుపల్లి వైసిపి సర్పంచ్ వినోద్ తెలుగుదేశం .పార్టీలో బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సమక్షంలో పెద్ద ఎత్తున వైసిపి నుంచి టిడిపిలో చేరారు ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులులి ...

పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం లో వైఎస్ఆర్ సీపీకి బిగ్ షాక్ తగిలింది.పార్టీలోని సర్పంచ్ తో పాటు మరికొంత మంది నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్ తో పాటు మరో 29 కుటుంబాలు వైసీపీ పార్టీవీడీ తెలుగుదేశం పార్టీలోకి చేరారు .అదేవిధంగా మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామం నుండి టిడిపి నాయకులు ఆధ్వర్యంలో మంత్రి సవిత సమక్షంలో 13 మంది నాయకులతోపాటు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. వారందరికీ మంత్రి సవిత కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలల లోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన నేతలు, కార్యకర్తలను మంత్రి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ 7 నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి సవిత వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మంత్రి తెలిపారు కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## ప్రతినెల మూడో శనివారం స్వఛతే దినముగా పాటించాలి...





### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్... పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దండి... మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ...

**కర్నూలు , పల్లె వెలుగు** ...రాష్ట్రంలో ప్రతినెల మూడవ శనివారం స్వఛతే దినముగా పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించి ఆదేశించారు.గురువారం సాయంకాలం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించి , ఇప్పటినుండి ప్రతి మూడవ శనివారం అనగా ఈనెల 18 వ తారీకు నుండి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో , అన్ని గ్రామాలలో , అన్ని పాఠశాలలో , అన్ని కళాశాలలు , అన్ని ప్రదేశాలలో స్వఛతే దినముగా పాటించాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

స్వఛ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ జారీ చేసే మార్గదర్శకాలు మేరకు స్వఛతే కా ర్యక్రమాలు నిర్వహించాలని ప్రతినెల మూడో శనివారం ఒక థీమ్ ప్రకారం స్వఛతే కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అందులో భాగంగా స్వఛతా కార్యక్రమాలు చేయాలని, రాష్ట్రంలో రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రదేశాలు పరిశుభ్రం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. చేసిన కార్యక్రమాలు అన్నిటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ కు అప్లోడ్ చేయాలని ఆ విధంగా చేసిన వాటిని పరిశీలించి బాగా పనిచేసిన కార్యక్రమాలకు రేటింగ్ ఇచ్చి ప్రోత్సాహాలు ఇస్తామని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ... 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న ప్రజా ప్రతినిధులను ఈ స్వఛతే కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ర్యాలీలు ,మానవహారాలు నిర్వహించి తద్వారా ప్రజలలో స్వఛతేపై పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని , రాష్ట్రాన్ని దేశంలోనే పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించే చర్యలు చేస్తూ అక్కడే చెత్తను వేరు చేసే చర్యలు తీసుకుంటామని , చెట్ల పొదలు నిర్మూలన , ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేసే చర్యలు , కాలువలు రోడ్లు శుభ్రపరిచే చర్యలు ఒక డ్రైవ్ రూపంలో మొదలగు కార్యక్రమాలు చేపడతామని ప్రధాన కార్యదర్శి కి వివరించారు. ఈ వీడియో కానారేన్స్ సమావేశానికి అసిస్టెంట్ కలెక్టర్ చెల్లా కళ్యాణి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ నాగేశ్వరరావు , డ్వామా పీడి వెంకట రమణయ్య హాజరయ్యారు

### కాంగ్రెస్ దాడులు చేస్తోంది... అల్లరి మూకపై చర్యలు తీసుకోండి: డీజీపీకి కేటీఆర్ విజ్ఞప్తి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. సమస్యలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై దాడి దుర్మార్గమన్నారు. ఇలాంటి దాడులకు ముగింపు పలకకుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ దాడులకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు చేస్తూ అరాచకం సృష్టించే కుట్రను సీఎం రేవంత్ రెడ్డి ముఠా చేస్తోందన్నారు. ఇలాంటి అరాచకాలు, బెదిరింపులకు పాల్పడినా... కాంగ్రెస్ మోసాలను, అవినీతిని ఎండగడుతూనే ఉంటామన్నారు.



ఇప్పటికైనా దాడులకు ముగింపు పలకకుంటే కాంగ్రెస్ గుండాలకు గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాలు ఇన్ని దాడులకు తెగబడుతూ... శాంతిభద్రతల సమస్యగా మారినా పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు

## సముద్ర తీరంలో ఇసుక దోపిడీ

**సముద్ర తీరంలో ఇసుక దోపిడీ**
**రాంబిల్లి మండలంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు**
**అలలకు చేరువలో భారీ గోతులు**
**పట్టించుకోని అటవీ శాఖ అధికారులు**



మండలంలోని పలు గ్రామాల వద్ద సముద్ర తీరంలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా యథేఛగా సాగుతున్నాయి. ప్రధాన రహదారి నుంచి సముద్ర తీరం వరకు ట్రాక్టర్లు వెళ్లడానికి బాటలను ఏర్పాటు చేసుకున్నారు. వాహనాలు ఇసుకలో కూరుకుపోకుండా వుండడానికి బాటల్లో అరటి, కొబ్బరి ఆకులు వేస్తున్నారు. ఈ గ్రామాల వద్ద తరచూ ఇసుక తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

రాంబిల్లి మండలం వాడపాలెం, కొత్తపట్నం, సీతపాలెం గ్రామాల వద్ద సముద్రతీరం వెంబడి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా అక్రమార్కులు ఇసుకను తవ్వి, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. వాస్తవంగా సముద్రం ఇసుకను ఇళ్ల నిర్మాణాలకు వినియోగించరు. అయితే ఇళ్ల నిర్మాణంలో పునాదులు నింపడానికి, లేఅవుట్లు, ఇతర ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి మట్టి, గ్రావెల్ బదులు సముద్రం ఇసుకను వినియోగిస్తున్నారు. ఇందుకోసం సముద్ర తీరంలో ఇసుక తిన్నెలను తవ్వేస్తూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుక రూ.3,500 నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. అటవీ శాఖ పరిధిలోని సముద్ర తీరంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నప్పటికీ ఆ శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి అయినా చూడడంలేదు. అటవీ శాఖతోపాటు రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు కూడా వెంటనే స్పందించి సముద్ర తీరంలో ఇసుక తవ్వకాలను కట్టడి చేయాలని, లేకపోతే తుఫాన్లు సంభవించినప్పుడు సముద్రం నీరు గ్రామాలను ముంచెత్తే ప్రమాదం వుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## ఏరులై పారిన మద్యం

**అమరావతి, జనవరి పల్లె వెలుగు** తగ్గేదే..లే అన్నట్లుగా మందుబాబులు పండగ రోజుల్లో పూటుగా తాగేశారు. పండగ మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 400 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. సంక్రాంతి, కనుమ రెండు రోజుల్లో రోజుకు రూ. 150 కోట్ల చొప్పున మద్యం అమ్మినట్లు అంచనా. సాధారణంగా రాష్ట్రంలో రోజుకు రూ. 80 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతాయి. కానీ పండగ మూడు రోజుల్లో అదనంగా రూ.160 కోట్లు అమ్ముడైంది. మద్యం లైసెన్సీలు భోగి రోజున రూ.210 కోట్లు, గురువారం రూ. 220 కోట్ల మద్యాన్ని కొనుగోలు చేశారు. సంక్రాంతి కోసం తెచ్చుకున్న సరుకు దాదాపుగా ఖాళీ అయిపోవడంతోనే షాపుల యజమానులు గురువారం భారీగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు చూస్తే 6,99,464 కేసుల లిక్కర్, 2,29,878 కేసుల బీరు అమ్ముడైంది. ఆరు రోజుల్లో లిక్కర్ అమ్మకాలు సగటు కంటే లక్ష కేసులు, బీరు కూడా దాదాపు 30 వేల కేసులు పెరిగాయి. గతంలో ఎప్పుడూ సంక్రాంతికి ఈ స్థాయి అమ్మకాలు నమోదు కాలేదని ఎక్సైజ్ వర్గాలు చెప్పాయి. ప్రభుత్వం మార్పు, మద్యం ధరలు తగ్గింపు, నాణ్యమైన మద్యం సరఫరా లాంటి అంశాలు మద్యం అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈసారి కోడి పందేల బరులు పెరగడం కూడా మద్యం అమ్మకాలపై ప్రభావం చూపింది. ఇతర రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాకుండా ఎక్సైజ్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంది. దీంతో మద్యం అమ్మకాలు పెరిగాయి. సాధారణంగా నూతన సంవత్సరం సమయంలో అత్యధిక స్థాయిలో మద్యం అమ్మకాలు జరుగుతాయి. ఈ సారి నూతన సంవత్సర వేడుకల్లోనూ భారీగా మందు తాగారు. డిసెంబరు 31న ఒక్కరోజే రాష్ట్రంలో రూ.200 కోట్ల మద్యం తాగేశారు. 2.5 లక్షల కేసుల లిక్కర్, 70 వేల కేసుల బీరు అమ్ముడైంది. గతంలో ఎప్పుడూ సంక్రాంతికి న్యూఇయర్ స్థాయిలో అమ్మకాలు ఉండవు. ఈ ఏడాది పోటీపడేలా సంక్రాంతికి మద్యం అమ్ముడైంది. మూడు రోజుల్లో సగటున రోజుకు రూ.133 కోట్ల విక్రమాలు జరిగాయి.

**పెరుగుతున్న అమ్మకాలు** వైసీపీ ప్రభుత్వంలో ఓవైపు జే బ్రాండ్లు, మరోవైపు భారీ ధరల కారణంగా మందుబాబులు నాటుసారా, గంజాయి, ఎన్‌డీపీఎల్ వైపు వెళ్లారు. మద్యం పేరుతో వినియోగదారులను దోపిడీ చేయకూడదని కూటమి ప్రభుత్వం పాలసీలో సమూల మార్పులు చేసింది. క్వార్టర్ రూ. 99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫలితంగా లిక్కర్‌లో 23శాతం, బీరులో 38శాతం అమ్మకాలు పెరిగాయి. కానీ ప్రభుత్వం తక్కువ ధరకే మద్యం తేవడం, కొన్ని బ్రాండ్ల ధరలు తగ్గించడంతో విలువ కేవలం 6శాతం మాత్రమే పెరిగింది. అలాగే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా పరిమాణం స్థాయిలో పెరగలేదు. ఒకవేళ పాత ధరలు, పాత బ్రాండ్లే ఉండి ఉంటే ఇప్పుడు సంక్రాంతికి అమ్మిన మద్యం పరిమాణం విలువ మరో రూ. 50 కోట్లు అదనంగా ఉండేది. దానివల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 30 అదనంగా ఆదాయం వచ్చేది



# జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు..





**జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు..**
**రహదారి భద్రత..ప్రతిఒక్కరి బాధ్యత..**
**హెల్మెట్ ధారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 16 పల్లె వెలుగు
ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు - 2025" గోడప్రతులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పోలీస్, పంచాయితీరాజ్, ఎన్ హెచ్ తదితర శాఖలు కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం వల్ల సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపధ్యంలో ఏలూరు జిల్లాలో జనవరి 16 వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగు తోందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారికీ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి , జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువతకు, ఆటో డ్రైవర్లు కు, మహిళలకి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రహదారుల భద్రత పై కార్యక్రమాలను విస్త ృత స్థాయిలో చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా ఇన్ చార్జి ఉపరవాణా శాఖ అధికారి కెఎస్ఎంవి క ృషా?రావు మాట్లాడుతూ ఈఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి "శ్రద్ధవహించండి" అనే నినాదంతో జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహన చోదకులకు, యువతకు , ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం తో నెల రోజుల పాటు అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. చోధకులకి అవగాహన కల్పించడం, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, భారీ వాహనాలను నడిపే వారికీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్ టి సి డిఎం బి. వాణి, మోటారు వాహనాల ఇన్స్పెక్టర్లు భీమారావు, జి. ప్రసాదరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కుమారి ప్రజ్ఞ, జగధీష్, బద్దు, నరేంధ్ర, నెహ్రూకుమార్, ట్రాఫిక్ ఎస్సై మధు,తదితరులు పాల్గొన్నారు

## ఇంటి ముందర మెట్లపై కూర్చున్న వృద్ధురాలిపై దూసుకెళ్లిన బొలెరా వాహనం....

**సుశీలమ్మ పరిస్థితి విషమం.**





నంద్యాల ప్రతినిధి:- జనవరి 17 పల్లె వెలుగు
నంద్యాల పట్టణంలో వీసీ కాలనీలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇంటి ముందర మెట్ల పై కూర్చున్న వ ృద్ధురాలు సుశీలమ్మ పై బులేరా వాహనం దూసుకెళ్లింది. బొలెరో వాహనం నడుపుతున్న నలుగురు యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తుంది. సుశీలమ్మని హుటాహుటిగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స సుశీలమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలుస్తుంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు..




# శిల్పానగర్ లో వార్డు పర్యటన నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల జిల్లా బ్యూరో :-జనవరి 17 పల్లె వెలుగు
నంద్యాల పట్టణంలో బొంతలా వీధి శిల్ప నగర్ ఏర్పడి 17 ఏళ్ళు పూర్తి కావస్తున్న గత పాలకులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ వార్డ్ పర్యటన నిర్వహించారు. అందులో భాగంగా వారి ద ృష్టికి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి, కరెంటు తీగలు క్రిందకు వేలాడుతూ,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వృద్దులకు ప్రమాదకర పరిస్థితి ఉందని తెలియజేశారు . అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ద ృష్టికి తీసుకువచ్చి పరిష్కరి స్తామ న్నారు అలాగే కాలనీ ఇళ్ల మధ్యలోనున్న స్థలంలో ఆమోదయోగ్య కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతిని స్వీకరించడం జరిగింది. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలోని బొంతలా వీధి శిల్పా నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించారు. ఈ సందరరేగా వార్డు ప్రజలు నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు ఈ కాలనీ ఏర్పడి 17 ఏళ్ళు కావస్తున్న అక్కడ నివసిస్తున్న ప్రజల కొరకు కనీస సౌకర్యాలు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండిపోవడం, కరెంటు తీగలు క్రిందకు వేలాడు తూ, ఉండటం,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వ ృద్దులకు ప్రమాదకరంగా పరిస్థితి చూసి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తామని స్థానికులకు హామీనిచ్చారు. అదే విధంగా ఈ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్/ ఆట స్థలం/ ఆమోద యోగ్యమైన కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి తెలియజేసీ పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డు ఇంచార్జి చిన్నంశెట్టి శ్రీనివాసులు , 10 వార్డు ఇంచార్జ్ ఎస్ అన్వర్ , కరీముల్లా , సింహాద్రి సురేష్ బాబు , పెద్ద మురళి , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , బింగు మళ్ళ. శ్యాంసుందర్ గుప్తా , గొల్ల శంకర్ , ఆసిఫ్ , జబ్బార్ , ఖాదర్ భాషా , షాహిన్ భాష , హుస్సేన్ భాష , అక్తర్ , నూర్ భాషా , భవనాసి శ్రీధర్ , ఎల్లతల శ్రీనివాసులు , సంఘు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.









## వైద్య ఆరోగ్య శాఖలో 26,263 కొత్త ఉద్యోగాలు.. త్వరలో భర్తీ!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు వెల్లడించింది. రాష్ట్రంలోని వివిధ బోధనాస్పత్రులతో సహా ప్రభుత్వ వైద్యశాలలు, ఆయుర్వేద, హోమియో, యునాని ఆసుపత్రుల్లో భారీగా ఖాళీలు ఉన్నట్లు పేర్కొంది. విభాగాల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ఈ కింద తెలుసుకోవచ్చు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని విభాగాల పరిధిలో భారీగా ఖాళీలు ఉన్నట్లు వెల్లడించింది. వైద్యులు, పారామెడికల్ ఉద్యోగాల ఖాళీలే సుమారు 25.97 శాతం వరకు ఉన్నట్లు తెల్పింది. నిరీ?త 1,01,125 ఉద్యోగాలలో 3,114 వైద్యులు, 23,149 పారామెడికల్ ఉద్యోగుల కొరత ఉంది. అంటే మొత్తం 26,263 పోస్టులు ప్రస్తుతం వైద్యా ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్హెచ్), డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్హెల్త్ (డీహెచ్), ఆయుష్, జాతీయ ఆరోగ్యమిషన్లలో ఖాళీ పోస్టుల వివరాలను తాజాగా వైద్య ఆరోగ్య శాఖ సేకరించింది.అయితే వీటిలోని ఖాళీలను అవసరాల మేరకు మాత్రమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రాధాన్య క్రమంలో తొలుత ఏడెనిమిది వేల పోస్టుల భర్తీ చేసేందుక వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోనుంది. గత ప్రభుత్వ హయాంలో వైద్యా ఆరోగ్య శాఖలో పోస్టులు భర్తీ చేయకపోవడమే ఇంత పెద్ద మొత్తంలో ఖాళీలు ఏర్పడటానికి కారణమని స్పష్టమవుతోంది. వైద్య ఆరోగ్య శాఖలో అంతరాగేంగా ఉన్న ఆయుష్ కింద ఆయుర్వేద, హోమియో, యునాని ఆసుపత్రులు సేవలందిస్తున్నాయి. ఆయుష్ విభాగంలో మొత్తం 825 వైద్యుల పోస్టులకుగాను 407 ఖాళీలు ఉన్నాయి. కాంపౌండర్లు, అటెండర్లు, ఇతర అవసరాలకు కలిపి 1601 ఉద్యోగాలు మంజూరుకాగా వాటిల్లో 1131 పోస్టులు ఖాళీగానే ఉండటం విశేషం. ఇక అటు బోధనాసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బోధనాసుపత్రుల్లో స్పెషాలిటీ, సూపర్స్పెషాలిటీ వైద్యుల సేవలు అందిస్తున్నారు. వీటిల్లో మొత్తం 5,749 వైద్యుల పోస్టుల మంజూరుకాగా 1,484 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విజయవాడ జీజీహెచ్లో 314 వైద్యుల పోస్టులకుగాను 46 ఖాళీగా ఉన్నాయి. మెడికల్, సర్జికల్ ఆంకాలజీ విభాగాల్లో 4 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం సర్జికల్ ఆంకాలజీలో ఒకరే అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఉన్నారు. రేడియాలజీలో 2 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, ఎమర్జెన్సీ మెడిసిన్లో ఒక పోస్టు, గ్యాస్ట్రోఎంటరాలజీలో 2 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, నెఫ్రాలజీలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, గైనకాలజీలో 14కుగాను 10 మంది వైద్యులే ఉన్నారు. గుంటూరు జీజీహెచ్లో 65 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర ఆసుపత్రుల్లో 708 వరకు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిల్లో 9,978 పారామెడికల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. బోధనాసుపత్రుల్లో 10,065 పారామెడికల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.

## కృష్ణా జలాల విషయంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య క ృషా? జలాల పంపిణీకి సంబంధించి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర?యం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్ ఆఫ్ రెఫరెన్స్పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర?యించింది. ఏపీ పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్య క ృషా? జలాల పంపిణీ అంశంపై తొలుత వాదనలు వింటామని తెలిపింది.

811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాత 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర?యం తీసుకుంటామని స్పష్టం చేసింది.






## సెంచరీ క్లబ్లో బాలకృష్ణ. చేరువలో వెంకీ మామ.. తమిళంలోనూ ఆ సినిమా రిలీజ్.






ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అంటారు. గతేడాది సంక్రాంతికి సైంధవ్తో పలకరించాడు విక్టరీ వెంకటేశ్. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా చతికిలపడింది. ఈసారి తన ఎవర్ గ్రీన్ జానర్ కామెడీనే నమ్ముకున్నాడు. అలా అనిల్ రావిపూడితో సంక్రాంతికి వస్తున్నాం సినిమా (సంక్రాంతికి వస్తునం సినిమా) చేశాడు. ఈ మూవీ జనవరి 14న విడుదలైంది. అలా ఈసారి సంక్రాంతికి వస్తూనే పండగ కళను తీసుకొచ్చారు. పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకోవడానికి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ ఎదుట క్యూ కడుతున్నారు.

**రెండు రోజుల్లోనే రూ.77 కోట్లు** మొత్తానికి సంక్రాంతికి వస్తున్నాం చిత్రయూనిట్ ఈసారి బ్లాక్బస్టర్ పొంగల్ సెలబ్రేట్ చేసుకుంటోంది. తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా రూ.45 కోట్లు రాబట్టిన ఈ సినిమా రెండో రోజు రూ.32 కోట్లు వసూలు చేసింది. అంటే రెండు రోజుల్లోనే రూ.77 కోట్ల కలెక్షన్స్ సాధించింది. బాక్సాఫీస్ ర్యాంపేజ్ ఆడిస్తున్న వెంకీ మామ రెండు రోజుల్లో రూ.100 కోట్ల మార్క్ దాటడం ఖాయంగా కనిపిస్తోంది.

**తగ్గని డాకు మహారాజ్ జోరు**

మరోవైపు నందమూరి బాలకృష? నటించిన డాకు మహారాజ్ సినిమా (డాకు మహారాజ్ సినిమా) కూడా బాక్సాఫీస్ దగ్గర అదరగొడుతోంది. తొలి రోజు రూ.56 కోట్లు రాబట్టి అందర్నీ ఆశ్చర్యపరిచింది.

జనవరి 12న రిలీజైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే సెంచరీ క్లబ్లోకి చేరింది. డాకు మహారాజ్ రూ.105 కోట్లు రాబట్టిందంటూ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించింది. అంతేకాదు, ఈ సినిమాను తమిళంలో రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యారు. జనవరి 17 నుంచి తమిళనాడులోని థియేటర్లలో డాకు మహారాజ్ ప్రత్యక్షం కానుందని వెల్లడించారు.

## రాజా సాబ్', కన్నప్ప', తండేల్.. 2025లో అత్యధికంగా ఎదురు చూస్తున్న సినిమాలివే



ఒక ఏడాదిలో విడుదలైన సినిమాల నుంచి ప్రేక్షకాదరణను అనుసరించి టాప్ హిట్స్, టాప్ ఫ్లాప్స్ అంటూ జాబితాలు ప్రకటించడం మామూలే. అయితే ఇప్పుడిప్పుడే కొత్త ఏడాదిలో అత్యధిక సంఖ్యలో ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రాలను కూడా గుర్తించి జాబితాలు ప్రకటించడం ట్రెండీగా మారింది. సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండిబి). ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఐఎండీబీ కస్టమర్ల పేజ్ వ్యూస్ ఆధారంగా 2025లో మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాను తాజాగా ప్రకటించింది.

సినిమాలు, టీవీ షోలు ప్రముఖులపై సమాచారం కోసం ప్రపంచంలోని అత్యంత ప్రాచుర్యం పొందిన ఐఎండిబి పేజ్కి ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా నెలవారీ సందర్శకులున్నారు. తమ వీక్షకుల ద్వారా ఈ మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాను ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం అత్యధిక సంఖ్యాకులైన ప్రేక్షకులు ఎదురు చూస్తున్న వాటిలో నెం.1గా నిలిచింది సికందర్.

ఐఎండిబి విడుదల చేసిన 2025 మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్ లిస్టు పరిశీలిస్తే...1. సికందర్, 2. టాక్సిక్, 3. కూలీ, 4, హౌస్ ఫుల్ 5. బాఘీ, 6.రాజా సాబ్, 7. వార్ 2 8. ఎల్2: ఎంపురాన్ 9. దేవా 10. చావా 11. కన్నప్ప 12. రెట్రో 13. థగ్ లైఫ్ 14. జాట్ 15. స్కై ఫోర్స్ 16. సితారే జమీన్ పర్ 17. థామా 18. కాంతారా ఏ లెజెండ్: చాప్టర్ 1, 19. ఆలాా్ 20. తండెల్

ఈ జాబితాలోని 20 టైటిల్స్ లో 11 హిందీ సినిమాలు, మూడు తమిళ, తెలుగు, రెండు కన్నడ, ఒకటి మలయాళ సినిమా కావడం గమనార్హం. హౌస్ ఫుల్ 5 (నెం.4), కన్నప్ప (నెం.11), స్కై ఫోర్స్ (నెం.15) వంటి మూడు చిత్రాల్లో అక్షయ్ కుమార్ నటించగా, రష్మిక మందన్న3 సినిమాలు సికందర్ (నెం.1), చావా (నెం.10), థమా (నెం.17)లలో, మోహన్ లాల్, ప్రభాస్, పూజా హెగ్డే, కియారా అద్వానీ లు రెండేసి చిత్రాల్లో నటిస్తున్నారు.

**నెంబర్ వన్ కావడం సంతోషంగా ఉంది...**

మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్లో నెం.1 గా నిలిచినందుకు సికందర్ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "2025 ఐఎండిబి మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్ లిస్ట్ లో సికందర్ అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సల్మాన్ ఖాన్ తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. అతని ఎనర్జీ, అంకితభావం సికందర్ సినిమాను మాటల్లో వరి?ంచలేని విధంగా తీర్చిదిద్దాయి. అందుకు సహకరించిన నిర్మాత సాజిద్ నదియాడ్ వాలాకు ధన్యవాదాలు. సికిందర్ లో ప్రతి సన్నివేశం చెరగని ముద్ర వేసేలా తీర్చిదిద్దాం. ప్రేక్షకులతో ఎప్పటికీ నిలిచిపోయేలా ప్రతి క్షణాన్ని డిజైన్ చేయడం కోసం నేను మనస్ఫూర్తిగా పనిచేశాను" అంటూ చెప్పారు.

## రివ్యూ మీటింగ్లో అసంతృప్తి వెళ్లగక్కిన గంభీర్!.. వారి మ్యాచ్ ఫీజులలో కోత?!



టీమిండియా వరుస వైఫల్యాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆటగాళ్ల పట్ల కఠిన వైఖరి అవలంబించనున్నట్లు తెలుస్తోంది. హెడ్కోచ్ గౌతం గంభీర్(%+ఘఝఎ +ఖఎవ్ట్రఅతీ%) ఇచ్చిన నివేదిక మేరకు కఠినమైన నిబంధనలు తిరిగి ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ముఖ్యంగా ఆటలో భాగంగా విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు కుటుంబాన్ని వెంట తీసుకువెళ్లడం, టూర్ ఆసాంతం వారిని అట్టిపెట్టుకుని ఉండటం ఇకపై కుదరదని తేల్చి చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా టీ20 ఫార్మాట్లో అదరగొడుతున్న భారత జట్టు.. వన్డే, టెస్టుల్లో మాత్రం ఇటీవలి కాలంలో ఘోర పరాభవాలు చవిచూసింది.

**ఘోర ఓటములు** శ్రీలంక పర్యటనలో భాగంగా గతేడాది వన్డే సిరీస్ కోల్పోయిన రోహిత్ సేన.. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్లో 3-0తో వైట్వాష్కు గురైంది. అనంతరం.. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్లోనూ 3-1తో ఓటమిపాలైంది. తద్వారా పదేళ్ల తర్వాత ప్రతిష్టాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఆసీస్కు కోల్పోవడంతో పాటు.. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి కూడా నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ఇంటాబయట టీమిండియాపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ టూర్ తర్వాత బీసీసీఐ హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్తో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**క్రమశిక్షణ లేదు.. అసంతృప్తి వెళ్లగక్కిన గంభీర్!** ఈ రివ్యూ మీటింగ్ లో చర్చకు వచ్చిన అంశాల గురించి బీసీసీఐ వర్గాలు ఇండియా టుడేతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు వెల్లడించాయి. ఆ వివరాల ప్రకారం.. "సమీక్షా సమావేశం (%దీజజ× =వజఅవష వీవవ్ఆఅస్త్ర%)లో గౌతం గంభీర్ ప్రధానంగా.. ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యం గురించి ప్రస్తావించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ (%దీశీతీనవతీ +ఘఝంఒ్ఖతీ ఎతీశీజూష్ట్రఎ%) సిరీస్ సమయంలో డ్రెసింగ్రీమ్లో అసలు సానుకూల వాతావరణం కనిపించలేదు. అందుకే.. ప్రీ-కోవిడ్ నిబంధనలను తిరిగి తీసుకురానున్నారు. ఇకపై విదేశీ పర్యటనల్లో ఆటగాళ్ల కుటుంబ సభ్యులు.. వారితో కేవలం రెండు వారాలు మాత్రమే గడిపే వీలుంటుంది. 45 రోజుల పాటు టూర్ సాగినా వారు రెండు వారాల్లోనే తిరిగి స్వదేశానికి వచ్చేయాలి. ఈ విషయంలో ఆటగాళ్లతో పాటు కోచ్లకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి.

**వారి మ్యాచ్ ఫీజులలో కోత?** ఇక ఓ సీనియర్ ఆటగాడు కూడా గంభీర్, అగార్కర్తో కలిసి రివ్యూ మీటింగ్లో పాల్గొన్నాడు. మ్యాచ్ ఫీజులను వెంటనే ఆటగాళ్లకు పంచేయకూడదని అతడు ఓ సలహా ఇచ్చాడు. ప్రదర్శన ఆధారంగానే క్రికెటర్లకు మ్యాచ్ ఫీజును చెల్లించాలని సూచించాడు. కొంతమంది ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్తో పాటు.. జాతీయ జట్టు విధుల పట్ల కూడా నిబద్ధత కనబరచడం లేదన్న విషయాన్ని తాను గమనించినట్లు తెలిపాడు" అని సదరు వర్గాలు పేర్కొన్నట్లు ఇండియా టుడే వెల్లడించింది.

కాగా ఆస్ట్రేలియాతో టెస్టుల్లో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు.. ప్రధాన బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా విఫలమయ్యాడు. వీరిద్దరి వరుస వైఫల్యాలు జట్టుపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ నేపథ్యంలో రోహిత్ తిరిగి ఫామ్లోకి వచ్చేందుకు ముంబై తరఫున రంజీ బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. అయితే, కోహ్లి మాత్రం రంజీల్లో ఆడే విషయమై ఇంత వరకు ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్కు సమాచారం ఇవ్వలేదు. మరోవైపు.. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ముంబై తరఫున, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఢిల్లీ తరఫున దేశీ క్రికెట్ ఆడేందుకు సమాయత్తమవుతున్నారు.

## టీమిండియా బ్యాటింగ్ కోచ్గా కేపీ..?



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో బ్యాటర్ల ఘోర వైఫల్యం నేపథ్యంలో భారత జట్టు బ్యాటింగ్ కోచ్ కోసం అన్వేషిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి క్రిక్ బజ్లో లో ఓ నివేదిక వచ్చింది. ఇందులో బీసీసీఐ భారత బ్యాటింగ్ విభాగంలో సహాయక సిబ్బందిని బలోపేతం చేయాలని చూస్తున్నట్లు పేర్కొని ఉంది. ఈ అంశాన్ని ఓ యూజర్ ఎక్స్లో పోస్ట్ చేయగా.. ఇంగ్లండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ స్పందించాడు. భారత శిబిరంలో చేరడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 44 ఏళ్ల కెవిన్ పీటర్సన్కు అదుతేమైన బ్యాటర్గా పేరుంది. సౌతాఫ్రికాలో పుట్టిన కెవిన్.. 2004-2014 మధ్యలో మూడు ఫార్మాట్లలో ఇంగ్లండ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఇంగ్లండ్ తరఫున 104 టెస్టు ఆడిన కేపీ.. 23 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీల సాయంతో 47.3 సగటున 8181 పరుగులు చేశాడు. తన కెరీర్లో 136 వన్డేలు ఆడిన కేపీ 9 సెంచరీలు, 25 హాఫ్ సెంచరీల సాయంతో 40.7 సగటున 4440 పరుగులు చేశాడు. టీ20ల్లోనూ మంచి రికార్డు కలిగిన కేపీ.. 37 మ్యాచ్లో 141.5 స్ట్రయిక్ట్తో 1176 పరుగులు చేశాడు. ఆఫ్ స్పిన్ బౌలర్ కూడా అయిన కేపీ మూడు ఫార్మాట్లలో కలిపి 18 వికెట్లు తీశాడు. 2009 నుంచి 2016 వరకు ఐపీఎల్ ఆడిన కేపీ వివిధ ఫ్రాంచైజీల తరఫున 36 మ్యాచ్లు ఆడి 134.7 స్ట్రయిక్ట్తో 1001 పరుగులు చేశాడు. ఇందులో సెంచరీ, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కేపీ తన ఐపీఎల్ కెరీర్లో లో ఏడు వికెట్లు కూడా తీశాడు. రిటైర్మెంట్ అనంతరం కేపీ వివిధ క్రికెట్ లీగ్లో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. ఇంగ్లండ్ ఆస్ట్రేలియాలో యాషెస్ సిరీస్ (2010-11) సొంతం చేసుకున్న బృందంలో కేపీ కీలక సభ్యుడిగా ఉన్నాడు. 2012-13 భారత పర్యటనలోనూ కేపీ ఇరగదీశాడు. దూకుడు స్వభావం కలిగిన కేపీ తన కెరీర్లో ఎన్నో వివాదాల్లో తల దూర్చాడు. వివాదాలు ఎలా ఉన్నా కేపీ అన్నింటికీ బ్యాట్తో సమాధానం చెప్పేవాడు. కాగా, ప్రస్తుతం భారత కోచింగ్ బృందంలో ఐదుగురు సభ్యులు ఉన్నారు. గౌతమ్ గంభీర్ టీమిండియాకు ప్రధాన కోచ్గా వ్యవహరిస్తుండగా.. మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్గా, టి దిలీప్ ఫీల్డింగ్ కోచ్గా సేవలందిస్తున్నారు. ర్యాన్ టెన్ డస్కటే, అభిషేక్ నాయర్ అసిస్టెంట్ కోచ్లుగా వ్యవహరిస్తున్నారు. భారత జట్టుకు ప్రత్యేకించి బ్యాటింగ్ కోచ్ లేడు. ఈ స్థానం కోసం ఎవరైనా అనుభవజ్ఞుడిని ఎంచుకుంటే టీమిండియాకు మేలు చేకూరే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ 1-3 తేడాతో కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ లోని తొలి మ్యాచ్ మాత్రమే గెలిచిన భారత్ ఆతర్వాత దారుణంగా విఫలమై మూడు మ్యాచ్లో ఓటమిపాలైంది. ప్రస్తుతం భారత్ ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల సిరీస్లు, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రిపేర్ అవుతుంది. ఇంగ్లండ్తో టీ20 సిరీస్ ఈ నెల 22 నుంచి ప్రారంభమవుతుంది

## కుంభమేళాలో బోయపాటి టీమ్ సందడి...

నందమూరి బాలకృష? హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అఖండ 2: తాండవం'. ప్రపంచంలోనే పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహా కుంభమేళాలో 'అఖండ 2' చిత్రం కొత్త షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది

నందమూరి బాలకృష? (%చీదీఖ%) హీరోగా బోయపాటి శ్రీను (%దీశీఖజూఫ్ఆ రాతీఅఅబ%) దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అఖండ 2: తాండవం' (%ూఖ్షట్రఅఖ 2: ఎష్ట్రఅఖఝఎ%) . ప్రపంచంలోనే పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహా కుంభమేళాలో 'అఖండ 2' చిత్రం కొత్త షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది. దీనిని ఉద్దేశించి తాజాగా దర్శకుడు బోయపాటి శ్రీను స్పందించారు.

"మహా కుంభమేళాలో ఏర్పాట్లు అదుతేంగా ఉన్నాయి. దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. షూట్ కోసం మేము ఇక్కడికి వచ్చాం. అఘోరా నేపథ్యంలో సాగే కథ ఇది.

సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించేందుకు వచ్చాం. జనవరి 11 నుంచి ఇక్కడే ఉన్నాం. ఈ రోజుతో ఇక్కడ షూట్ పూర్తవుతుంది. నాగసాధువులు, అఘోరాలను కలిశాం. మా ప్రయత్న లోపం లేకుండా చిత్రాన్ని అదుతేంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల శ్రమిస్తున్నాం" అని బోయపాటి శ్రీను చెప్పారు. 2021లో బాలకృష?, బోయపాటి శ్రీనుల కాంబినేషన్లో వచ్చిన అఖండ చిత్రానికి కొనసాగింపుగా అఖండ - 2: తాండవం తెరకెక్కుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు.

ఎం.తేజస్విని సమర్పకులు. బోయపాటి, బాలయ్య కాంబోతో వస్తున్న నాలుగో చిత్రమిది. సెప్టెంబర్ 25న ఈ చిత్రానికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com